మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శనివారం 5 ఏప్రిల్ 2025 పేజీలు 8

# నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- రాష్ట్ర అధికారి. పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**- పానగల్ మండలంలో కల్యాణ లక్ష్మి. షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్** : నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆబ్కారీ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం కొల్లాపూర్ నియోజకవర్గం లోని పానగల్ మండలంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండలంలోని అర్హులైన 40 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, ఒక షాది ముబారక్ చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పేరుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ కార్పొరేషన్ల ద్వారా పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆయా వర్గాల జనాభా ప్రాతిపదికన జిల్లాలు, మున్సిపాలిటీలు, మండలాలకు యూనిట్లు కేటాయిస్తారనీ రూ.50 వేల వరకు ఖర్చయ్యే యూనిట్లకు ప్రభుత్వం వంద శాతం సబ్సిడీ ఇస్తుందన్నారు. రూ.50వేల నుంచి రూ.లక్ష వ్యయంతో కూడిన ప్రాజెక్టులకు 90 శాతం సబ్సిడీ 10 శాతం బ్యాంకు రుణం ఉంటుందనీ, రెండు లక్షల వరకు 80 శాతం, 4 లక్షల వరకు ఉన్న యూనిట్లకు 70 శాతం సబ్సిడీ ఇచ్చి మిగిలిన 30 శాతం బ్యాంకు రుణాల ద్వారా గ్రౌండింగ్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇవ్వడం, ఇచ్చిన గ్యారంటీలు అమలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనారిటీస్, ఈ డబ్ల్యూఎస్ నిరుద్యోగులు సకాలంలో దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రమణ్యం, తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డి, ఎంపీడీఓ గోవింద రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, ఇతర ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధిహామీ పనులను పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజం న్యూస్:** నారాయణపేట మండలంలోని అప్పక్‌పల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో కూలీలు చేస్తున్న కమతాల పనులను చూసి, ఎన్ని రోజుల నుంచి పని చేస్తున్నారని, రోజుకు ఎంత కూలీ పడుతుందని కూలీలను అడిగి తెలుసుకున్నారు. రోజూ ఎన్ని గంటలకు పనికి వస్తున్నారని, ఎన్ని సార్లు హాజరు తీసుకుంటున్నారని ఫీల్డ్ అసిస్టెంట్ ను అడిగారు. అయితే ఉదయం 7 గంటలకు వచ్చి మధ్యాహ్నం 12 వరకు పని చేస్తామని కూలీలు కలెక్టర్ కు తెలిపారు. ఉపాధి కూలీలకు ఏర్పాటు చేసిన టెంట్, నీటి వసతినీ ఆమె చూశారు. గత ఏడాది ఎన్ని రోజులు ఉపాధి పనులు చేశారని అక్కడి కూలీలతో ఆరా తీశారు. అప్పక్ పల్లిలో దేవమ్మ అనే మహిళ కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, గత ఫిబ్రవరి 21న సీఎం రేవంత్ రెడ్డి ఆఇంటి పనులకు శంకుస్థాపన చేశారు. అయితే శుక్రవారం కలెక్టర్ సీఎం శంకుస్థాపన చేసిన ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయించాలని పంచాయతీ కార్యదర్శికి ఆమె సూచించారు. అలాగే గ్రామంలో మరో ఇద్దరు షమీ బేగం, ఆశా బేగం ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కూడా కలెక్టర్ పరిశీలించారు. షమీ బేగం ఇంటి నిర్మాణ ఇంకా బేస్ మెంట్ పూర్తి కాక పోగా, ఆశా బేగం ఇంటి నిర్మాణం బేస్ మెంట్ పూర్తి అయింది. ఆయా నిర్మాణ పనులను చూసిన కలెక్టర్ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తే.. దశల వారీగా ఇంటి నిర్మాణానికి డబ్బు విడుదల అవుతుందని లబ్ధిదారులకు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుదర్శన్, ఏపీవో, పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

# నిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం

**- మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నా.. - దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి**

**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్** నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతానని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో పలు రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ , జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రేషన్ షాప్-1 లో సన్న బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గతంలో ఈ మండలం నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులు మండల అభివృద్ధిని విస్మరించారని నేను ఈ మండలానికి చెందిన వ్యక్తిగా ఈ మండల అభివృద్ధికి కంకణ బద్ధులై పని చేస్తానని అని తెలిపారు. నిరుపేదల కడుపు నింపేందుకే సన్నబియ్యాన్ని అందిస్తున్నామన్నారు. దేశంలో బిజెపి







పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నారా చెప్పాలని ఆయన ప్రశ్నించారు. దేశంలోనే సన్న బియ్యాన్ని అందించే రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే తాటతీస్తామని ఆయన హెచ్చరించారు. మండలంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నామని 120 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు, మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 6 పడకల నుంచి 30 పడకల స్థాయికి పెంచేందుకు ,కిడ్నీ సమస్యలు ఉన్న రోగులకు డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపామన్నారు. పల్లమరిలో ఐదు ఎకరాలలో 168 కోట్లతో అంతర్జాతీయ అడ్వాన్స్

మిగతా 2లో

# జిల్లాలో సన్నబియ్యం పంపిణీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతుంది

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**




**నాగర్‌కర్నూల్,మేజర్ న్యూస్:** శుక్రవారం హైద్రాబాద్ లోని తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలో అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సన్నబియ్యం పంపిణీపై సమీక్ష జరిపారు. నాగర్ కర్నూల్ జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ పి. అమరేందర్, పౌర సరఫరాల శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, %ా%. మాట్లాడుతూ, పేద కుటుంబాలకు చెందిన వారు కూడా నాణ్యమైన సన్నబియ్యంతో కూడిన భోజనం చేయాలనే బృహత్తర సంకల్పంతో ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. సుమారు 13వేల కోట్ల రూపాయల భారం పడుతున్నప్పటికీ, పేద కుటుంబాల కోసం ఈ పథకాన్ని చేపట్టిందని అన్నారు. ఈ పథకం ద్వారా 'ఆహార భద్రత'ను ఆచరణాత్మక రూపంలో కల్పించినట్లు అయ్యిందని, రాష్ట్రంలోని సుమారు 80 నుండి 84 శాతం మంది నిరుపేదలకు ఉచితంగా సన్నబియ్యం అందుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్పష్టం చేశారు. దీని ఔన్నత్యాన్ని గుర్తిస్తూ, అన్ని జిల్లాలలో ప్రతీనెలా సజావుగా సన్న బియ్యం పంపిణీ జరిగేలా అంకిత భావంతో కృషి చేయాలని, ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ ప్రక్రియ కొనసాగించాలని,సన్న బియ్యం

మిగతా 2లో

## నిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం

(మొదటి పేజీ తరువాయి)

టెక్నాలజీ తో ఐఐటి ఏర్పాటుకు చేయనున్నట్లు ఆయన తెలిపారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మండల కేంద్రంలో 61 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.పాలమూరు తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు.110 కోట్ల రూపాయలతో ఎలిమినేటర్ కారిడార్, కొండపైకి ఘాట్ రోడ్ నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.మరింత అభివృద్ధి చేసేందుకు 60 కోట్ల పనుల గాను ప్రతిపాదనలను పంపించినట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో శ్రీ కురుమూర్తి స్వామి ఆలయ అభివృద్ధి మరిచారని ఆయన దుయ్యబట్టారు. అంతకుముందు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని, రాజ్యాంగ పుస్తకాన్ని చేత పట్టుకుని పురవీధుల గుండా ర్యాలీ చేపట్టారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుని పై ఉందన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులకై ప్రతి ఒక్కరు పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతికై రాజ్యాంగం ఎంతో దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర మార్కెట్ చైర్మన్ కథలప్ప, విండో చైర్మన్లు సురేందర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, నాయకులు వెంకటేష్, వట్టెం శివకుమార్, వెంకటేష్, తెలుగు వెంకటేష్, మహమూద్, కృష్ణ కుమార్ రెడ్డి ,ఫారూఖ్, శ్రీనివాస్ గౌడ్, శేఖర్ ,ప్రతాప్ ,దామోదర్ యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లాలో సన్నబియ్యం పంపిణీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతుంది

(మొదటి పేజీ తరువాయి)

పంపిణీ లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్లకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ... నాగర్ కర్నూల్ జిల్లా లో సన్నబియ్యం పంపిణీ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించినట్లు, జిల్లాలోని 558 రేషన్ షాపులలో 2,43,107 రేషన్ కార్డులు ఉన్నాయని,వాటికి 4946.455 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం కేటాయింపులు అయ్యాయని, ఆదివారం కల్లా వంద శాతం అన్ని రేషన్ షాపులలో స్టాక్ ఉండేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు. రేషన్ షాపుల దగ్గర సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొనడం జరిగిందని , సన్న బియ్యం అందుకున్న ప్రజలు సంతోషం వ్యక్తం చేశారని, మంత్రికి జిల్లా కలెక్టర్ వివరించారు.

## జయన్న తిరుమలాపురంలో సన్న బియ్యం పంపిణీ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జయన్న తిరుమలాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రేషన్ షాపులో మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ జిల్లా ప్రవీణ్ రెడ్డి పంపిణీ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి లోకేశ్వర్ రెడ్డి బాలేశ్వర్ అంజి బాలయ్య తదితరులున్నారు

## ధ్వజస్తంభ ప్రతిష్ట పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మెగా రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఏదుట్ల గ్రామంలోని శివాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్ట పూజా కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు ధ్వజస్తంభం వద్ద కొబ్బరికాయ కొట్టి నైవేద్యం సమర్పించి పూజలు చేశారు తర్వాత శివుడికి పూజ చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సత్య శిలారెడ్డి నాయకులు జయపాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి నాగిరెడ్డి కొంకి వెంకటేష్ సురేష్ గౌడ్ రాజు తదితరులున్నారు

# చిన్నారులకు ప్రాథమిక దశలోనే సమగ్ర కంటి పరీక్ష నిర్వహించాలి

### -1131 అంగన్వాడీ కేంద్రాల్లో 47317మంది చిన్నారులకు కంటి పరీక్షలు
### -ఇటుక బట్టీల దగ్గర నివసించే చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించాలి.
### -జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** అంగన్వాడి కేంద్రాలలోని ప్రతి చిన్నారికి ప్రాథమిక దశలోనే సమగ్ర కంటి పరీక్ష నిర్వహించి సరైన వైద్యం అందించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మితెలిపారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణ సిబ్బందికి మరియు ల్యాబ్ టెక్నీషియన్ లకు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 7 నుంచి జిల్లాలోని 1131 అంగన్వాడీ కేంద్రాల్లో 0-6 సంవత్సరాల చిన్నారులు 47,317 మంది కి సమగ్ర కంటి పరీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని తెలిపారు. చిన్నారులకు ప్రాథమిక దశలోనే సమగ్ర కంటి పరీక్ష నిర్వహించి తగిన మందులతో లేదా సిస్టర్ చికిత్స నిర్వహించడం వలన అంధ త్వాన్ని నివారించ గలమని తెలియజేశారు. చిన్నారులలో ముఖ్యంగా విటమిన్ - ఏ లోపం, మెల్లకన్ను, టెరీజియం,హ్రస్వ దృష్టి, దీర్ఘ దృష్టి తదితర కంటి సమస్యల వస్తాయని, కావున ప్రతి చిన్నారికి సమగ్ర కంటి పరీక్షలు నిర్వహించాలని తెలియజేశారు. ఆర్. బి. ఎస్. కె. సంచార వైద్య బృందము మరియు నేత్రాధికారులు సంయుక్తంగా తయారుచేసిన కార్యచరణ ప్రణాళిక ప్రకారం చిన్నారుల సమగ్ర కంటి పరీక్షా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులకు సమగ్ర కంటి పరీక్షా కార్యక్రమం ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తమ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించే సమగ్ర కంటి పరీక్ష శిబిరానికి చిన్నారులు వచ్చేలా చూడాలని అన్నారు. శిశువులు,చిన్నారులలో ఎవరైనా టీకాకరణ చేయించుకొనని వారు ఉన్నట్లయితే ఏప్రిల్, మే,జూన్ నెలలో టీకా కరణ క్యాచ్అప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కన్స్ట్రక్షన్ సైట్స్, ఇటుక బట్టీలు, బొగ్గు బట్టీల దగ్గర నివసించే కుటుంబాల లోని చిన్నారులపై ప్రత్యేక దృష్టిసారించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలియజేశారు. 21-26 వ తారీఖు ఏప్రిల్, 21-28 వ తారీఖు మే, 23-30 తారీకు జూన్ నెలలలో ఈ ప్రత్యేక టీకా కరుణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ప్రతి ల్యాబ్ టెక్నీషియన్ తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన రోగులకు రక్తనమూ నాలను సేకరించి ప్రతిరోజు జిల్లా కేంద్రంలోని టీ దయాగ్నస్టిక్ హబ్ కు పంపాలని తెలియజేశారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ల్యాబ్ టెక్నిషన్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకట దాస్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవికుమార్, డాక్టర్ రాజశేఖర్, డిపిఓ రేణుయ్య, ఏ పి ఓ లు మినహాజ్, ఆర్. శ్రీనివాసులు, కొత్ర నిరంజన్, బాదం రాజేష్ వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణ సిబ్బంది మరియు ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

## నూతన పోలీస్ స్టేషన్ భవనానికి భూమి పూజ చేసిన డిజిపి జితేందర్ మరియు ఎస్పీ టి శ్రీనివాసరావు మరియు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో అత్యాధునిక అంగులతో ధరూర్ మండల పోలీస్ స్టేషన్ నూతన బిల్డింగ్ నిర్మాణంను తొందరలో పూర్తి చేసి ప్రజా సేవల నిమిత్తం అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, జితేందర్ తెలిపారు. ధరూర్ పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి డీజీపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్ రెడ్డి, గద్వాల్ ఎం.ఎల్.ఏ. బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఏం.రమేష్,మల్టీ జోన్ -%××% ఐజిపి వి.సత్యనారాయణ, జోగుళాంబ జోన్ 7 , డి.ఐ.జి ఎల్.ఎస్.చౌహాన్,జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఈ.ఈ.వై.బి.శ్రీనివాస రావు తో కలిసి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన శిల పలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ అత్యాధునిక అంగులతో ధరూర్ మండల కేంద్రం లో పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని 2 కోట్ల 65 లక్షలతో నిర్మించడం జరుగుతుందని అందుకు సంబంధించి నేడు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరికీ పోలీస్ స్టేషన్ అందుబాటులో ఉండి పారదర్శకంగా సత్వర సేవలు అందించేలా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు.ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ ధరూర్ మండలం కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చెయ్యడం అభినందనీయం అని,ధరూర్ మండల ప్రజల 30 ఏళ్ల కల నెరవేర బోతుందని, పోలీస్ స్టేషన్ వెళ్లాలంటే డ్యాం దగ్గరికి అంటే మండల కేంద్రానికి 10 కి.మీ దూరం వరకు వెళ్ళవలసిన పరిస్థితి ఉండేది కానీ నేటితో ఆ సమస్యను పరిష్కరించడం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నిర్మాణంకు భూమి పూజ చేయడం జరిగిందని, త్వరలోనే ప్రజలకు అందుబాటులో పోలీస్ స్టేషన్ ఏర్పాటు కావడం జరుగుతుందని తెలిపారు. అదే విధంగా పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని గద్వాల్ టౌన్ లో మరో పోలీస్ స్టేషన్ ఏర్పాటు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, కే.టీ.దొడ్డి పోలీస్ స్టేషన్ నిర్మాణం మరియు సర్కిల్ కార్యాలయాన్ని అప్ గ్రేడ్ చెయ్యడం గురించి ఎమ్మెల్యే డీజీపికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డిఎస్పి వై. మొగిలయ్య,మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు,గద్వాల్ సిఐ టంగుటూరి శ్రీను, ధరూర్ ఎస్సై శ్రీహరి, హౌసింగ్ కార్పొరేషన్ ఏ.ఈ అనీల్ శాస్త్రి, ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ , మాజీ ఆలయం కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, ఉరుకుందు , నవీన్ రెడ్డి, డి.వై రామన్న,చంద్రశేఖర్ భీం రెడ్డి, శ్రీరాములు, వెంకన్న గౌడ్, మల్లికార్జున్ రెడ్డి, టీచర్ గోవిందు, మల్లేష్ గౌడ్, తిమ్మప్ప, పోలీస్ శాఖ అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణి



**చిన్నచింతకుంటమేజర్‌న్యూస్:** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లాల్ కోట గ్రామంలో విద్యార్థులకు పరిశుభ్రమైన నీరు తాగడానికి వేసవికాలం దృష్ట్యా మండల విద్యాధికారి పి మురళీకృష్ణ సలహాతో శుక్రవారం క్లాస్మేట్ క్లబ్ సౌజన్యంతో 250 వాటర్ బాటిల్స్ ను ఉచితంగా విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లాల్ కోట నందు ఏర్పాటుచేసిన సమావేశంలో క్లాస్మేట్ క్లబ్ వ్యవస్థాపకులు అయినా వాస రాఘవేందర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల అభివృద్ధి కోసమే విద్యార్థులకు కావాల్సిన పుస్తకాలు నోటు పుస్తకాలు ఇతర వస్తువులను అందిస్తున్నారని అందులో భాగంగా ఈరోజు మన పాఠశాలలో ఉచితంగా మీ అందరికీ వాటర్ బాటిల్స్ ను ఇచ్చామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి మురళీకృష్ణ తెలిపారు. క్లాస్మేట్ క్లబ్ ఒక సామాజిక స్పృహ తో బాధ్యతతో విద్యార్థుల అవసరాలు తీర్చుటకు ప్రయత్నిస్తుందని, మీరు కూడా బాగా చదివి ఒక బాధ్యతయుతమైన పౌరులుగా ఎదగాలని పాఠశాల పాఠశాల జీవితంలోనే క్రమశిక్షణను, సామాజిక స్పృహను, చక్కని విద్యాభ్యాసాన్ని ఇతర మానవ విలువలను నేర్చుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు క్లాస్మేట్ క్లబ్ అందిస్తున్న సహకారానికి ఎప్పుడు కృతజ్ఞతతో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గంగయ్య తోపాటు బృందం మండల సిఆర్పి విజయ్ సింహ తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం నిర్మూలించడం ప్రభుత్వ లక్ష్యం



**నాగర్ కర్నూల్(ఉప్పునుంతల:) మేజర్ న్యూస్** :మండల పరిధిలో వెల్టూరు గ్రామంలో 06,07 రేషన్ షాపులలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలనలో భాగంగా నిరుపేదల జీవన ప్రమాణం పెంచడం కోసం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం సంతోషించదగ్గ విషయమని త్వరలో సన్న బియ్యం తో పాటు తొమ్మిది రకాల నిత్యావసర వస్తువులు రేషన్ షాప్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి మాజీ ఎంపీపీ అరుణా నర్సింహారెడ్డి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దారు ప్రమీల మాజీ ఎంపీటీసీ రంగారెడ్డి సింగల్ విండో చైర్మన్ గంట కురుమయ్యయాదవ్, డీలర్ బుషరాజు మల్లయ్య, నాయకులు పద్మనాభ రెడ్డి, జంగి రెడ్డి కళావతమ్మ మాజీ సర్పంచులు వేణుగోపాల్ రెడ్డి, లింగయ్య యాదవ్, బాలస్వామి, జంగారావు, నాగార్జున రెడ్డి, గుద్దటి బాలరాజు లింగమయ్య గౌడ్, కాటమయ్య రాజమౌళి, కృష్ణారెడ్డి, రాజు స్వామి జైపాల్ రెడ్డి, లింగమ్మ ఏమండీ, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు

## గురుకుల ఫలితాల్లో సత్తా చాటిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు



**నాగర్ కర్నూల్ (ఉప్పునుంతల), మేజర్ న్యూస్** :రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ సాధారణ సంక్షేమ గురుకుల లో ఐదవ తరగతి నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఫలితాలలో ఉప్పునుంతల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సీట్లు సాధించినారు. ఆలూరు అక్షర, ఆలూరు పూజిత, బొల్లె తన్వి, ఎదురిశెట్టి కీర్తన, భవ్యశ్రీ వివిధ పాఠశాలలో సీట్లు సాధించినారు. విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకోవాలని మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల శ్రీనివాసులు, వెంకటేష్, చందన, సంగీత కృషిని అభినందించారు

## రెండోవార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన సిసి రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే సహకారంతో కల్వకుర్తి పట్టణం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. సిసి రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాలల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుడుముల చంద్రకాంత్ రెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జమ్మల శ్రీకాంత్, నాయకులు పాండురంగారెడ్డి, ఆంజనేయులు, శ్రీకాంత్ కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పేద కుటుంబాలకు వరం లాంటిది

### - అచ్చంపేటలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు.



**అచ్చంపేట మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం అచ్చంపేట పట్టణంలో స్థానిక రేషన్ దుకాణంవద్ద స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసిన అనంతరం వారితో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ లబ్ధిదారులతో వీడియో కాల్ ద్వారా మాట్లాడి వారికి అందుతున్న సన్నబియ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరి కడుపు నింపాలనే లక్ష్యంతో దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రజా పంపిణీలో గొప్ప పథకానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా అచ్చంపేట పట్టణంలోని పాత బజార్లో ఉన్నటువంటి రేషన్ షాపుల వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ప్రజాపాలనలో భాగంగా పేదలకు అందించే ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, స్థానిక ఆర్డిఓ మాధవి , తహసిల్దార్ చంద్ర శేఖర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్, మాజీ ఎంపీపీ రామనాథం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు గౌరీ శంకర్ ,బాలరాజు , తిరుపతయ్య , మహిళా నాయకురాలు శారదమ్మ స్వరూప సుజాత, స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ ల రద్దుకై ఉద్యమించాలి

### - ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్




**పాలమూరు మేజర్ న్యూస్ :** కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ల రద్దు కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి. యూసుఫ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ భవన్లో నిర్వహించిన ఏఐటీయూసీ 12వ జిల్లా మహాసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంపదకు సృష్టికి మూలమైన కార్మికులు, శ్రామికుల కనీస జీతభత్యాలు పెంచలేని మోడీ ప్రభుత్వం ప్రజాధనంతో రాజ భోగాలు అనుభవించే ప్రధానమంత్రి, మంత్రులు, ఎంపీల జీతభత్యాలు పెంచడం సిగ్గుచేటన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా కార్మిక వర్గం తీవ్రమైన శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడే సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కార్పొరేట్ దోపిడీ గుత్త పెట్టుబడిదారులకు అనుకూలంగా మారుస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మిక వర్గానికి ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలనీ,కనీస వేతనం 24 వేలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను, కార్మికులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్, ఏఐటీయూసీ రాష్ట్ర కోశాధికారి సత్యనారాయణరెడ్డి, ఏఐటీయూసీ జిల్లా నేతలు పి.సురేష్, బాగీ కృష్ణ యాదవ్,కోటకదిర నరసింహ, ఆంజనేయులు, చెన్నయ్య, శ్రీనివాసులు, రంగయ్య, గోపాల్ నాయక్, దేవానంద్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు, లక్ష్మణ్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భార్గవి, కే.పద్మావతి, పద్మ, ఇందిరా, అంజమ్మ పాల్గొన్నారు.

# పేద ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్, బీజేపీ పోటీ

### -50 ఏండ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పేదల జీవితాలను ఎందుకు మార్చలేదు

### -బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పేద ప్రజలను పథకాల పేరుతో నిరంతరం మోసం చేయడంలో బీజేపీ,కాంగ్రెస్ పార్టీలు పోటీ పడుతున్నాయని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ తీవ్ర స్థాయిలో విమర్శించారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 50 ఏండ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ పేదల జీవితాలను ఎందుకు మార్చలేదని ప్రశ్నించారు.కేవలం పథకాల పేరుతో ప్రజల్ని మభ్యపెడుతూ అధికారం చెలాయిస్తున్నాయని మండిపడ్డారు పేదల సొమ్ముతో పంపిణీ చేస్తున్న సన్నబియ్యం పేరుతో బీజేపీ,కాంగ్రెస్ డ్రామాలడుతు న్నాయన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని,నల్లదనం తెచ్చి పేదల బ్యాంకు ఖాతాలో 15లక్షల రూపాయలు జమ చేస్తామని చెప్పిన వాగ్దానం గురించి బీజేపీ,మోడీ ఎందుకు మాట్లాడటం లేదన్నారు.ప్రజా సమస్యల్ని,పేదల జీవితాలను ఆగం చేస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్న బీజేపీ,కాంగ్రెస్ పార్టీలను ఇంకెంత మాత్రం లినమ్మవద్దని బహుజన ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షులు ధానపోల్ల రమేష్,నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జీ అశోక్,బీఎస్పీ నాయకులు గౌతం,రమేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

### - బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మరికల్ కు వచ్చిన సందర్భంగా బీసీ జాగృతి సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ స్థానిక నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ఓట్ల కోసం బీసీజపం చేయడం లో పోటీపడే రాజకీయపార్టీలు సీట్ల కేటాయింపులో మాత్రం తీరని అన్యాయం చేస్తున్నాయని రాజకీయపార్టీల తీరు పై మండిపడ్డారు.దేశంలో అడవి మృగాలకు పశు పక్ష్యాదులలెక్కలను చేపడుతున్న కేంద్రప్రభుత్వం మెజారిటీలో ప్రజలైన బీసీల జనాభా లెక్కలను చేపట్టకుండా మోసం చేస్తూ చట్ట సభతోపాటు అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో జనాభా దామాషా నిష్పత్తిన భాగస్వామ్యం కల్పించకుండా ఇది ప్రజాస్వామ్యదేశం ఎట్లా అవుతుందని అన్నారు బీసీలను అన్ని రాజకీయ పార్టీలు కుట్రపూరితంగానే అన్నిరంగాలలోవెనక్కినెట్టివేస్తున్నాయని ఇది సామాజిక న్యాయస్ఫూర్తికి గొడ్డలి పెట్టని అన్నారు.కేంద్రప్రభుత్వం త్వరలో చేపట్టబోయే జనాభా గణనలో బీసీ కులాల గణన చేపట్టి చట్టసభలతోపాటు విద్యా ఉద్యోగ ఉపాధి ఆర్థిక పారిశ్రామిక రంగాలలో రిజర్వేషన్ లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీసీ జాగృతి సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్.నర్సిములు.కేశవులు. రాజు. రఘు. హన్మంత్. నర్సిములు. తిరుపతయ్య .కుర్మన్న. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు పౌష్టికాహారం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### - విండో డైరెక్టర్ వి. రాజ మహేందర్ రెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించడమే రాష్ట్ర ప్రభుత్వాలక్ష్మని అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత సన్న బియ్యం పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని సింగిల్ విండో డైరెక్టర్ వి.రాజ మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దాసుపల్లి గ్రామంలో సన్న బియ్యం పథకాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ జిల్లెల్ల రాజేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి,కుర్మయ్య, నరసింహారెడ్డి, పద్మమ్మ, బాలమ్మ, రవీందర్ రెడ్డి, జంగి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 6న పాలెం వెంకన్న దేవాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పాలెం గ్రామంలో గల శ్రీ అలర్మేల్ మంగా సమేత వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 6న ఆదివారం నాడు శ్రీరామ నవమి సదర్భంగా ఉదయం 10 గంటల ఆలయ ఆవరణలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా వేదమూర్తులైన బ్రాహ్మణులచే వేద మంత్రోచరణల మధ్య శాస్త్రోక్తంగా జరపనున్నట్లు ఆలయ వంశపారపర్య ధర్మకర్త మనుసాని విష్ణుమూర్తి, ఆలయ కార్యనిర్వాణాధికారి సి. హెచ్. రంగారావు లు తెలిపారు. కళ్యాణంలో పాల్గొనే భక్తులు 1516/-రూపాయలు చెల్లించి దంపతులు సాంప్రదాయ వస్త్రాలలో పాల్గొనాలని కోరారు కోరారు.అనంతరం కళ్యాణ దాతలకు స్వామి అమ్మవారి శేష వస్త్రాలు,తలంబ్రాలు ప్రసాదాలు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ ప్రాంతం లోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. వివరాలకు పోన్ నంబర్ 8074776229. లో సంప్రదించాలన్నారు.

## పెద్ద మునగాల్ చెడ్ లో సమసమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల పరిధిలోని పెద్దమునగాలచెడ్, చిన్నమునగాలచెడ్‌లో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి ఆధ్వర్యంలో గ్రామ వీధుల్లో పాదయాత్ర నిర్వహించి మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర రాజ్యాంగాన్ని పరిరక్షించి గాంధీ అంబేద్కర్ బోధించిన సత్యం అహింస మార్గంలో సమ సమాజాన్ని నిర్మించాలని ప్రతిజ్ఞ చేశారు. పెద్ద మునగాలచెడ్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొండా జగదీష్, అడ్డాకుల మాజీ ఎంపీపీ నాగార్జున రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి విజయమోహన్ రెడ్డి, దేవరకదు నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడు షఫీ హమ్మద్, మదనాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బి శేఖర్ రెడ్డి, గుడిబండ మాజీ ఎంపీటీసీ శకుంతల, వేగనాథ్, ఆజం గోరి తదితర మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహిళలను ఆర్థిక స్వావలంబన పెంచడమే మాతృభూమి లక్ష్యం

### - మాతృభూమి స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ ప్యారసాని మంజుల



**లింగాల, మేజర్‌న్యూస్:** మహిళలలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచి ఆర్థిక స్థలాంబర పెంచడమే మాతృభూమి సంస్థ లక్ష్యమని మాతృభూమి రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ ఫౌండర్ ప్యారసాని మంజుల అన్నారు. శుక్రవారం లింగాల మండల కేంద్రంలో మాతృభూమి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 45 రోజులపాటు విజయవంతంగా నిర్వహించిన ఎంబ్రాయిడరీ శిక్షణ కేంద్రం ముగింపు కార్యక్రమంలో శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ల వితరణ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న మాతృభూమి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఫౌండర్ ప్యారసాని మంజుల మాట్లాడుతూ పది సంవత్సరాలుగా మాతృభూమి స్వచ్ఛంద సంస్థ ద్వారా గ్రామాలలో ఉన్నటువంటి నిరుపేద మహిళలకు మాతృభూమి స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ద్వారా టైలరింగ్ , ఎంబ్రాయిడరీ శిక్షణ అందజేస్తూ చేతి వృత్తుల ద్వారా నైపుణ్యాన్ని నేర్పిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం పనిచేస్తున్నామని తెలిపారు, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజము అన్ని రంగాల్లో ముందుంటుందని ఇలాంటి అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంతేగాక అచ్చంపేట పట్టణంలో యువతి, యువకులకు వివిధ రకాల స్కిల్ డెవలప్మెంట్ సంబంధించి, చేతివృత్తులకు సంబంధించి శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. లింగాల హై స్కూల్ అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు మంగమ్మ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో మాతృభూమి సంస్థ ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధికి దోహదపడే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆదర్శనీయమని అన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారంతా దీనిని సద్వినియోగం చేసుకొని ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతృభూమి సంస్థ అధ్యక్షులు రమాకాంత్, ట్రైనర్ చాపల అనిత తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను వెంటనే ప్రారంభించాలి

### - రైతులకు రైతు భరోసా, రుణమాఫీ, అర్హులైన యువకులకు రాజీవ్ యువ వికాసం పగడ్బందీగా అమలు చేయాలి

### - సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోనీ కామ్రేడ్ లక్ష్మణాచారి భవన్‌లో శుక్రవారం సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం, టి కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది, ఈ జిల్లా కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏం బాల నరసింహ సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు, రైతులకు రైతు భరోసా, రుణమాఫీ పూర్తిగా చెయ్యకుండా వ్యవసాయ శాఖ మంత్రి పొంగులేటి,శ్రీనివాస్ రెడ్డి, ప్రెస్ మీట్లో నిన్న ఒకటి రేపు ఒకటి మాట్లాడడం సరైన విధానం కాదన్నారు, రైతులను మభ్య పెట్టకుండా రైతులకు తక్షణమే రైతు భరోసా రైతు రుణమాఫీ తక్షణమే అందజేయాలని, అదేవిధంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను వెంటనే ప్రారంభించాలి, నిజమైన పేదలకు ఇళ్ళను ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని నిరుద్యోగ యువకుల కోసం, రాజీవ్ యువ వికాసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది, కానీ యువకులకు క్యాస్ట్ ఇన్ కమ్ లు ఇవ్వడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని, మీ సేవలో ఆన్లైన్ సేవలు కూడా అందులో అందుబాటులోకి తెచ్చి యువకులకు ఇబ్బందులుగారి కాకుండా చూడాలన్నారు, ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పకడ్బందీ అమలు చేయాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జి, వార్ల వెంకటయ్య, కే కేశవులు గౌడ్, ఎస్ఎండి,ఫయాజ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి, నరసింహ, ఈర్ల చంద్రమౌళి, కోళ్ల యేసయ్య,, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, మర్యాద వెంకటయ్య, బుల్లెద్దుల శ్రీనివాసులు, పి కృష్ణ జి, ఎండి కుత్బుద్దీన్, ఎస్.కె, ఖాజా, వి,రవీందర్, తుమ్మల శివుడు, సిపిఐ ప్రజాసంఘాల అధ్యక్ష కార్యదర్శులు, మారేడు శివశంకర్, తదితర జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు

## జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ఇస్లావత్ అనూష కు ఘన సన్మానం

### - జాతీయస్థాయి క్రీడల్లో రాణించి పెద్దమందడికి మంచి పేరు తీసుకురావాలి

### - పెద్దమందడి తహసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో సద్గుణ



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అనకాపల్లి తండా పరిధిలోని పిల్లిగుండ్ల తాండకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని జాతీయస్థాయి కబడ్డీ క్రీడా పోటీలకు ఎంపిక కావడం జరిగింది. జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన సందర్భంగా... శుక్రవారం పెద్దమందడి మండల కేంద్రంలో తాసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో సద్గుణ తమ సిబ్బందితో కలిసి ఇస్లావత్ అనూషను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భవిష్యత్తులో జాతీయ స్థాయి క్రీడల్లో రాణించి.. పథకాలు సాధించాలని అలాగే పెద్దమందరికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. మారుమూల గ్రామం నుండి వ్యవసాయ కుటుంబం లో జన్మించి జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం పట్ల సంతోషంగా ఉందని తాసిల్దార్ సరస్వతి, ఎంపీటీవో సద్గుణ అన్నారు. రానున్న రోజుల్లో చదువుతోపాటు, గొప్ప క్రీడాకారిణిగా ఇస్లావత్ అనూష ఎదగాలని ఆకాంక్షించారు. తొమ్మిదో తరగతి చదువుతున్న తమ కూతురు జాతీయస్థాయి కబడ్డీ క్రీడా పోటీలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందని, పలువురు అభినందించి వారు ప్రోత్సహించడం సంతోషంగా ఉందని అనూష తండ్రి రెడ్యానాయక్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం బంజారా యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ నాయక్ మాట్లాడుతూ.. గిరిజన తండా నుంచి జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం మా లంబాడ జాతికి గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి తహసిల్దార్ సరస్వతి, ఎంపీడీవో సద్గుణ, కార్యాలయ సిబ్బంది, పోలీస్ అధికారి బుచ్చయ్య , బంజారా యువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ నాయక్,పెద్దమందడి మండల బిజెపి ఉపాధ్యక్షులు కిషన్ నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో ఉచిత సన్న బియ్యం పంపిణీ



**బిజినేపల్లి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని బిజినపల్లి మండలలోని ఖానాపూర్, లట్టుపల్లి గ్రామాల్లో శుక్రవారం ప్రభుత్వ చౌకధర దుకాణంలో ఉచిత సన్న బియ్యాన్ని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి సూచన మేరకు మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అభిమానులు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు మస్కూరి బంగారయ్య, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు మూడవత్ గోవింద్ నాయక్ మాట్లాడుతూ ప్రతి పేదవాడు రేషన్ షాపులలో తప్పనిసరిగా సన్నబియ్యాన్ని ప్రతినెల పొందాలని, పేదల సంక్షేమం కోరడం, ఆకలి తీర్చే ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వమని అన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామల మాజీ సర్పంచులు కావలి వెంకటయ్య, చందులాల్ నాయక్, పాండు నాయక్ కృష్ణా నాయక్ వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు హనుమంతు రెడ్డి, రామన్ గౌడ్, నవీన్ రెడ్డి, మలిశెట్టి వెంకట్ రెడ్డి, రామకృష్ణ, బోనమోని వెంకటయ్య, కావలి రాములు, తిరుపతి రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, చంద్ర గౌడ్, రామ్ చందర్ వెంకటస్వామి శ్రీనివాస్ యాదవ్ ,పూల్య నాయక్, యాదయ్య, మహేష్,రాజేష్ కుమార్, సుధాకర్ రెడ్డి వివిధ గ్రామాల పెద్దలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### - ఎంపీడీవో ఇసాక్ హుసేన్



**చారకొండ: మేజర్ న్యూస్** నర్సరీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ అన్నారు. మండలంలోని సిరసనగండ్లలో శుక్రవారం ఆయన నర్సరీని పరిశీలించి మొక్కల సంరక్షణపై తీసుకొంటున్న చర్యల గురించి వన సేవకులను అడిగి తెలుసుకొన్నారు. ఈసందర్భంగా ఎంపడివో మాట్లాడుతూ నర్సరీలో మొక్కల మధ్య పెరిగిన పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలని అన్నారు. వేసవి కావడం వల్ల ప్రతి రోజు రెండు పూటల మొక్కలకు నీరు అందించాలని అన్నారు. అదేవిధంగా సిరసనగండ్లలో రేషన్ షాపులో సన్న బియ్యం పథకాన్ని ఎంపీడీవో ప్రారంభించారు. తెల్ల రేషన్కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఈఅవకాశాన్ని అర్హులు సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు ముత్యాలమ్మ, మాజీ ఎంపీటీసీ నర్సింహరెడ్డి, నాయకులు కళ్ల సురేందర్ రెడ్డి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..

## బ్యాంకు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



**లింగాల,మేజర్ న్యూస్:** బ్యాంకు పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆర్థిక అక్షరాస్యత కేంద్రం లింగాల కౌన్సిలర్ శ్రీశైలం అన్నారు. శుక్రవారం లింగాల మండల పరిధిలోని అవుసలి కుంట గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకు ద్వారా అమలు చేస్తున్న వివిధ పథకాల భీమా సౌకర్యాలపై అవగాహన కల్పించారు. 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల లోపు ఉన్నవారు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, 18 నుంచి 70 సంవత్సరాల లోపు ఉన్నవారు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సైబర్ క్రైమ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు వివరాలు వంటివి అడిగితే చెప్పవద్దని అన్నారు. కార్యక్రమంలో కౌన్సెలర్లు ఎండి మన్సూర్, రూపేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్ తదితరులు ఉన్నారు.

## కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా జే, నరేందర్ రెడ్డి.



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా జే, నరేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. గురువారం జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో జనరల్ సెక్రెటరీ గా బి, మల్లేష్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ గా జయంతు కుమార్, జనరల్ సెక్రటరీగా ఎస్, మల్లేష్, ట్రెజరర్ గా ఆంజనేయులు, లైబ్రరీనిగా బి, ప్రశాంత్, మీడియా సెక్రెటరీగా ఏ, రాంగోపాల్ ఎన్నికయ్యారు, ఈ సందర్భంగా ఎన్నికైన నూతన అధ్యక్షుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అందరి సహకారంతో నూతన కోర్టు భవన ఏర్పాటు, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కే,వెంకటరమణ, సీనియర్ న్యాయవాదులు జి, వెంకట్ గౌడ్, లక్ష్మీనారాయణ, భాస్కర్ రెడ్డి, సి. కృష్ణయ్య, ఎజీపీలు వెంకట్ రెడ్డి, లక్ష్మణ్ రాజ్, వెంకటేష్, నాగరాజు, శ్రీకాంత్, శేఖర్, నరేష్, జంగయ్య, శ్రీను తదితరులు ఉన్నారు.

# కనుల పండువగా గోమాత కళ్యాణం

### - భక్తులతో పులకించిన అంబాత్రయ క్షేత్రం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట జిల్లా ఉట్కూర్ మండలం బిజ్వర్ గ్రామంలో వెలిసిన అంబాత్రాయ క్షేత్రంలో వ్యవస్థాపకులు ఆదిత్య పరాశ్రీ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన గోమాత కళ్యాణం అంగరంగ వైభవంగా కనుల పండువగా జరిగింది.ఈ ఉత్సవాలను తిలకించేందుకు వచ్చిన భక్తులతో అంబాత్రయా క్షేత్రం పులకించి పోయింది.తెలంగాణ,ఆంధ్ర, కర్నాటక రాష్ట్రాల నుంచే కాకుండా ఎన్ ఆర్ ఐ లు కు చెందిన వేలాది మంది భక్తులు తరలిరావడంతో అంబాత్రయ క్షేత్రం కిటకిట లాడింది.ఈ ఉత్సవాలకు వివిధ పీఠాధిపతులు వచ్చారు.పీఠాధిపతులు బాల లింగేశ్వర స్వామి, పరమాత్మా నంద స్వామి,చరణ స్వామి,సంగ్రామ మహారాజ్ స్వామి,రాజయ్య స్వామి, అంబికా శివాయోగ స్వామి, దేవిశ్రీ మహారాజ్, మహానందగిరి, గోవర్ధన్ గిరి స్వాములు పంచమా సిద్దలింగ మహాస్వామి భక్తులకు ఉపదేశిస్తు ప్రకృతికి ధర్మానికి మూలం గోవు అని గోవును రక్షిస్తే ధర్మం ప్రకృతి నిలబడుతుందని ఉద్ఘాటించారు. గోవే విశ్వాసానికి మూలం సర్వ దేవతలు గోవులో ఉన్నారని అన్నారు.గోవు పునిత మైనదని గోవును రక్షిస్తే పర్యావరణాన్ని జీవరాశిని పరిరక్షించుకోన్నట్లెన్నని అన్నారు.గోవు లోనే గోవిందుడు, గోవులోనే గోపాలుడు ఉన్నాడని అంతటి ప్రాశస్త్యం గోవుకు ఉందని అన్నారు.గోవు లేనిదే గో మూత్రం, పెడ,పాలు నెయ్యి లేనిదే ఏ శుభకార్యం జరగదని అన్నారు.అంతటి ప్రాశస్త్యం ఉన్న గో సంపద తరిగిపోతునదని ఆందోళన వ్యక్తం చేశారు.సనాతన ధర్మానికి మూలం అయిన గోవుల సంతతిని నిర్మూలిస్తే సనాతన ధర్మం అంతరించి పోతుందని కుట్రలు గతం నుంచి నేటికీ కొనసాగిస్తున్నారని అన్నారు.అందుకు కారణం లేకపోలేదని స్వామీజీలు పేర్కొన్నారు.హిందువుల్లో ఐక్యత లేక పోవడం తోనే దుష్ట శక్తులు పన్నాగాలు పన్నుతున్నాయని అన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసిన సనాతన ధర్మంకు వచ్చిన ముప్పు ఏమి లేదని అన్నారు. అలాగని హిందువుల్లో ఐక్యత లేకపోతే ధర్మం పై దాడి జరుగుతూనే ఉంటుందని తెలిపారు. అందు కోసం హిందువులు జాగృతం అయ్యి ధర్మ రక్షణకు కంకణ బద్దులైన ప్రభుత్వాలను తెచ్చుకోవాలని పిలుపు నిచ్చారు. రక్తదానం... వైద్య శిబిరం విజయవంతం.. అంబాత్రయ క్షేత్రంలో శుక్రవారం జరిగిన గోమాత కళ్యాణం సందర్భంగా స్వచ్ఛందంగా నిర్వహించిన రక్తదాన,వైద్య శిబిరాలాను పీఠాధిపతి శ్రీ ఆదిపరాశ్రీ స్వామి ప్రారంభించారు.రక్తదాన శిబిరంలో భక్తులు పెద్ద ఎత్తున రక్తదానం చేశారు.అలాగే భక్త బృందం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో అనేక మందికి చికిత్సలు, పరీక్షలు నిర్వహించి విజయవంతం చేశారు.పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. స్వామిజీలను దాతలను వివిధ పార్టీల నాయకులను సన్మానించిన ఆదిత్య పరాసి స్వామి అంబాత్రయ క్షేత్రంలో శుక్రవారం జరిగిన గోమాత కళ్యాణం ఉత్సవాల్లో పాల్గొన్న వివిధ పీఠాధిపతులను ఉత్సవాలకు సహకరించిన దాతలను స్వామి ఆదిత్య పరాస్తి స్వామి శాలువాలు, మేమొంటోలతో ఘనంగా సన్మానించారు.గోమాత కళ్యాణం సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# దేవాలయాల పరిరక్షణకు కృషి చేయాలి

### - శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల ద్విగ్విజయానికి సహకరించాలి

### - రామాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్



**లింగాల, మేజర్‌న్యూస్:** ప్రాచీన, సంస్కృతి సాంప్రదాయాలకు తార్కాణంగా నిలిచే దేవాలయాలను పరిరక్షిస్తూ భవిష్యత్ తరాలకు వారసత్వ సంపదగా అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రామాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పూజారి భాస్కర్ అన్నారు.లింగాలలోని ఎంతో ప్రశస్తి గల పురాతన శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో శ్రీరామనవమిని పురస్కరించు కొని నిర్వహించుకునే బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభ కాగా ఎంతో వైభవంగా నిర్వహించుకునేం దుకు తీసుకోవాల్సిన చర్యల గురించి గ్రామ సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నల్లమల అటవీ ప్రాంతంలోని గిరిజనులు అధికంగా నివసించే లింగాలలో ఎంతో చరిత్ర కలిగి కొలిచిన వారికి కొంగుబంగారంగా భక్తులచే కొలువబడే శ్రీ కోదండ రామస్వామి ఆలయ విశిష్టతను కాపాడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గ్రామస్తుల సలహాలు సూచనలను పరిగణలోకి తీసుకొని రామాలయ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. గ్రామీణ సంస్కృతికి అద్దం పట్టే ఇలాంటి జాతర వేడుకలు మరుగున పడకుండా భవిష్యత్ తరాలకు అందించుటకు తగు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అనాదిగా వస్తున్న సాంప్రదాయాల అనుగుణంగా బ్రహ్మోత్సవాలను దిగ్విజయంగా నిర్వహించుటకు ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని కోరారు. గ్రామస్తులు ఎంతో విశ్వాసంతో శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించే అవకాశం వరుసగా రెండవ ఏడాది ఇవ్వడం తన బాధ్యతను మరింత పెంచిందని ఉన్నారు. జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో మౌలిక సదుపాయాలు కల్పించి అందరి సహకారంతో ఈ బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, ఆలయ కమిటీ మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివ,తరుణ్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**కృష్ణ మేజర్ న్యూస్ :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోని గిట్టుబాటు ధర పొందాలని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ ,తహశీల్దార్ వెంకటేష్ , ఎంపీడీవో జానయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని గుడేబల్లూర్, మురహరి దోడ్డి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్, ఏఓ, ఎంపీడీవో, ఏపీఎం బస్వరాజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరు గాలం శ్రమించి పండించిన పంటను ఏ ఒక్కరూ దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు వరి ధాన్యాన్ని విక్రయించాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలకు రూ.2 వేల మూడు వందల ఇరవై ,బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2వేల మూడు వందలు చొప్పున మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం సన్న రకం ధాన్యం క్వింటాళ్లకు రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తుందన్ని వారు వివరించారు. కావున రైతులందరూ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అమర్నాథ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రఘు స్వామి, ఎఈఓ సునీల్ కుమార్, నాయకులు కృష్ణమూర్తి,తమ్మప్ప, రాకేష్, రైతులు, మహీళలు,ఐకెపి సభ్యులు, ఆయా గ్రామస్తులు పాల్గొన్నారు.

## లక్ష కిలోమీటర్ల మాభూమి రథయాత్రను విజయవంతం చేద్దాం

### - మాభూమి రథయాత్ర కరపత్రాలను విడుదల చేసిన డిఎస్పి నాయకులు



**నర్వ మేజర్ న్యూస్:** నారాయణపేట జిల్లా ధర్మ సమాజ్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో నర్వ మండల కేంద్రంలోని లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. తెలంగాణ బీసీ,ఎస్సీ,ఎస్టీ రాజ్యాధికార సాధన జేఏసీ %ఌ% ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర ను ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజున పదివేల కార్లతో అదిలాబాదులో జరగబోయే సభకు నారాయణపేట జిల్లా నుండి బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు,విద్యార్థి సంఘాల నాయకులు అందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు డేవిడ్,ఈశ్వర్ మహారాజ్, మల్లికార్జున్, బలిజ వీరేష్, శ్యామ్,అశోక్ మహారాజ్, మన్యం మహారాజ్, సురేష్, లంబాడి అంజి, ఈశ్వర్, రమేష్, సుధాకర్, అరుణ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## అడ్డాకులలో చలివేంద్రం ప్రారంభం



**అడ్డాకుల, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని బస్టాండులో శుక్రవారం ప్రగతి స్పిన్నింగ్ మిల్ ఆధ్వర్యంలో కంపనీ ప్రతినిధి శివప్రసాద్, అడ్డాకుల గ్రామ కార్యదర్శి సరస్వతిలు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి కంపెనీ యాజమాన్యం ముందుకు వచ్చినందుకు గ్రామస్తులు ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీహరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, జిల్లా కార్యదర్శి విజయమోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ నాగార్జున రెడ్డి, మాజీ ఎంపీటీసీ శకుంతల, శ్రీనివాస్ రెడ్డి, వేగనాథ్, రాములు ఆజమ్, హన్మంత్, మోహన్, రాములు, బుచ్చన్న, రహీమ్, పౌలు ప్రగతి స్పిన్నింగ్ మిల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి - విహెచ్‌పి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా నిర్వహించనున్న బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు డాక్టర్ రాంబాబు, జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్, పట్టణ అధ్యక్షుడు మురళి భట్టాడ్. పట్టణ కార్యదర్శి ప్రవీణ్ కడుదాస్. కోరారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని గొడుగుగేరి అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఏప్రిల్ 6 ఆదివారం ఉదయం 9. 45 నిమిషాలకు పళ్ల హనుమాన్ మందిర్ నుండి పురవీధుల గుండా ర్యాలీ ఉంటుందని ర్యాలీ చివరకు బ్రాహ్మణవాడి రామ్ మందిర్ వద్ద ముగిస్తుందని హిందూ బంధువులు అధిక సంఖ్యలో హాజరై ఐక్యతను చాటి విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చేన్నారెడ్డి, బజరంగ్ దళ్ జిల్లా సంయోజక వడ్ల శ్రావణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా గోరక్ష ప్రముఖ రాఘవేంద్ర, ఆకాష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## దాతల ఔదార్యం.



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మండలం మార్చాల కాంప్లెక్స్ పరిధిలోని జీడిపల్లి తండా ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయుల కోరిక మేరకు దాతలు స్పందించి 30వేలతో స్పోర్ట్స్ డ్రెస్, వాటర్ బాటిల్స్, స్టడీ మెటీరియల్, వాటర్ డిస్పెన్సర్ అందించారు. 4వేల రూపాయలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందికొట్కూరు కి చెందిన జీవనజ్యోతి హై స్కూల్ పూర్వ విద్యార్థులు వాటర్ బాటిల్స్ సమకూర్చారు, అదేవిధంగా 12వేల రూపాయలతో దాతలు పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ అందించారు, కొంతమంది దాతలు 8వేల ఐదు వందలతో వాటర్ డిస్పెన్సర్ పాఠశాలకు బహుకరించారు, హైదరాబాద్ భవాని నగర్ కు చెందిన సర్కిల్ ఇన్స్పెక్టర్ బాలస్వామి పాఠశాల విద్యార్థులకు 5వేల రూపాయలతో స్టడీ మెటీరియల్ సమకూర్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కల్వకుర్తి ఎంఈఓ శంకర్ నాయక్ ఉపాధ్యాయుల కృషిని అంకితభావాన్ని అభినందించి దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఉపాధ్యాయులు దాతల ద్వారా సేకరించి అందించిన వస్తువులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోని శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు, అదేవిధంగా గురుకుల సీట్ సాధించిన విద్యార్థులు అఖిల్, అవంతికను అభినందించారు. పాఠశాల హెచ్ఎం కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘురాం, అంగన్వాడీ టీచర్ స్వాతి, ప్రజా ప్రతినిధులు భీమ్లా, శ్రీను, యూత్ లీడర్ సురేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలు,సామాజిక అంశాల పై అవగాహన సదస్సు



**దామరగిద్ద మేజర్ న్యూస్:** దామరగిద్ద మండల కేంద్రంలో ఓఎంఐఎఫ్ స్వచ్ఛంద సంస్థ వారు నిర్వహించిన జోగిని వ్యవస్థ నిర్మూలన బాల్య వివాహాల నిర్మూలన మూఢనమ్మకాలు,మహిళల హింస ఆరోగ్య సమస్యలు ఉపాధి పైన అవగాహన సదస్సు జోగిని వ్యవస్థను నిర్మించాలనే ఉద్దేశంతో వ్యవస్థను నడిపిస్తున్నట్టు జిల్లా కోఆర్డినేటర్ హాజమ్మ తెలిపారు. ఈ సదస్సు ను ఉద్దేశించి మాజీ సర్పంచ్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఆడపిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం వల్ల చాలా అనారోగ్య సమస్యల గురవుతారు. అలా కాకుండా వారు మంచిగా చదువుకొని యుక్త వయస్సుకు అనగా 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే పెళ్లి చేయాలని తెలిపారు. అలా 18 సంవత్సరాల కింద ఉన్న పెళ్లిళ్లు చేస్తే మాకు ఇన్ఫర్మేషన్ ఇవ్వండి వారికి సరైన కౌన్సిలింగ్ ఇస్తామని చెప్పడం జరిగింది. ఇదే కాకుండా జోగిని వ్యవస్థను రూపుమాపాలని ఒక ఆడపిల్లని అన్యాయంగా ఎల్లమ్మ పోచమ్మ పోలేరమ్మ లకు కట్టు పెట్టడం ఏంటని ఈ వ్యవస్థ చాలా పల్లెటూర్లలో కొనసాగుతుంది.కావున ఈ మూఢనమ్మకాల పైన కూడా పెద్ద ఉద్యమం చేయాలని తెలిపారు. ఇలాంటి వ్యవస్థ ఎక్కడన్నా ఉంటే మాకు తెలియజేస్తే అలాంటి వ్యవస్థ ని రూపుమాపుతామని ఇంత టెక్నాలజీ కంప్యూటర్ యుగంలో కూడా మహిళలపై అక్కడ అక్కడ అత్యాచారాలు హింసలు జరుగుతూనే ఉన్నాయి.వీటికి మొబైల్లో ఎన్నో యాప్లు ఉన్నాయి. వాటిని సరైన టైంలో ఉపయోగించుకొని వారికి సరైన బుద్ధి చెప్పడంలో మన మహిళలే ముందు ఉండాలని తెలియజేశారు. అలాగే మా సంస్థ నుంచి పి ఎల్ వి అనగా ప్యారా లీగల్ వాలంటీర్‌గా పని చేస్తున్నారు.వీరి ముఖ్య ఉద్దేశం గృహాలలో పొలాల్లో ఆస్తి పంపకాల్లో ఏవైనా కోర్టు సమస్యలు ఉంటే బయటికి చెప్పుకోలేకపోతుంటే మా వాలెంటర్లకు చెప్తే వాళ్ళు మీకు సహాయం చేస్తారు లేదా మీకు ప్రభుత్వం తరఫున ఉచిత సహజ సెంటర్ నెంబర్ 15100 కి కాల్ చేసిన కూడా మీ సమస్యలు పరిష్కారం అవుతాయని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కుమార్, మాజీ సర్పంచ్ రవీంద్రనాథ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి వెంకటప్ప, లక్ష్మణ్ మండల కోఆర్డినేటర్ ఆశమ్మ, వాలంటీర్ కృష్ణవేణి, సంతోషమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి తర్వాత భవిష్యత్తు ఎంపికను పూర్తి అవగాహనతో ఎంచుకోవాలి

### - నాగర్‌కర్నూల్ డిఇఓ ఏ రమేష్ కుమార్



**బిజినపల్లిమేజర్‌న్యూస్:** విద్యార్థులు పదవ తరగతి తర్వాత జీవితాన్ని, భవిష్యత్తును, కెరీర్ ను నిర్ణయిస్తుందని, ఒకవేళ ఇప్పుడు తప్పటడుగు వేస్తే జీవితాంతం సర్దుకుపోతూ గడపాల్సిందేనని, అందుకే ఇప్పుడు తీసుకునే నిర్ణయం తెలివైనదై ఉండాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ రాష్ట్రవ్యాప్తంగా వార్షిక పరీక్షలు రాసిన పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పేర టీ-శాట్ ద్వారా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ బిజినపల్లి కేజీబీవీ నుండి పదో తరగతి విద్యార్థులతో కలిసి వీక్షించారు. రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి యోగితా రాణా, విద్యాశాఖ సంచాలకులు నరసింహారెడ్డి కోర్సుల వివరాలు తెలిపే విషయ నిపుణులు విద్యార్థులకు పదో తరగతి తర్వాత తీసుకోవలసిన ప్రణాళికలను వివరించారు. అనంతరం విద్యార్థులతో డిఇఓ మాట్లాడుతూ విద్యార్థులు తమ ఆసక్తికి అనుగుణంగా కెరీర్ను ఎంపిక చేసుకునేదై ఉండాలని భవిష్యత్తును బంగారంగా తీర్చిదిద్దేదై ఉండాలని సూచించారు. విద్యార్థులు ఇప్పుడు తీసుకునే నిర్ణయాలే భవిష్యత్తును నిర్ణయిస్తాయని అందుకు తగు గుణంగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. 10వ తరగతి పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత చాలా ఎంపికలు అందుబాటులో ఉన్నాయని, సాధారణంగా విద్యార్థులు 10వ తరగతి పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత తమకు ఇష్టమైన సబ్జెక్టులను ఎంచుకుని తదనుగుణమైన నిర్దిష్ట సబ్జెక్టును ఇంటర్‌లో ఎంచుకోవాలన్నారు. అయితే ఇంటర్ ఒక్కటే కెరీర్ ఆప్షన్ కాదుఅని,ఇంకా వృత్తి విద్యా కోర్సులు, సర్టిఫికేట్ కోర్సులు, ఎంట్రీ-లెవల్ ఉద్యోగాల కోసం డిప్లొమా కోర్సు, పాలిటెక్నిక్ లేదా %ఐ×% (ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్)ని కూడా ఎంచుకోవచ్చుఅని తెలిపారు. ఆ తర్వాత సొంతంగా వ్యాపారాలు కూడా ప్రారంభించవచ్చునని 10వ తరగతి తర్వాత ఏ యే కోర్సులు అందుబాటులో ఉన్నాయి, ఏదైనా కోర్సును ఎంచుకునే ముందు, విద్యార్థి తన ఆసక్తిని, అభిరుచిని ముందుగా అంచనా వేయాలని, ఎందుకంటే ఆసక్తికి సరిపోలని స్ట్రీమ్‌ని ఎంచుకుంటే భవిష్యత్తులో ఎన్నో సమస్యలు తలెత్తవచ్చునని తెలిపారు. విద్యార్థులు ఏదైనా సబ్జెక్టు ను ఎంచుకునే వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కెరీర్ కౌన్సెలర్ల నుంచి కూడా సహాయం పొందాలని సూచించారు. అనంతరం బిజినపల్లి కేజీబీవీలో నిర్వహించిన విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో డిఈవో పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు షర్ఫుద్దీన్, శోభారాణి, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, బిజినపల్లి ఎంఈఓ రఘునందన్ శర్మ, కేజీబీవీ ప్రత్యేక అధికారిని నాగలక్ష్మి, విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన సీఐ విష్ణువర్ధన్ రెడ్డి





**చారకొండ: మేజర్‌న్యూస్ :** మండలంలోని సిరసనగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుండి జరుగనున్న బ్రహ్మోత్సవ ఏర్పాట్లను నాయకులు, ఎస్ఐ శంషోద్దీన్ తో కలిసి వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా సీఐ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా స్వామివారి ఆలయ సమీపంలో 25, గుట్ట దిగువన 10 సీసీ కెమరాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పార్కింగ్ స్థలాల్లో వాహనాలకు ఎవరైన జార్జీలు వసులు చేస్తే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొంటామని వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి హెచ్చరించారు. బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా బారీ పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు సీఐ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని వసతులు కల్పించాలని ఆలయ ఈవో స్వర్గం ఆంజనేయులుకు సూచించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జమ్మికింది బాల్‌గౌడ్, కాంగ్రెస్ మండల యూత్ ప్రసిడెంట్ గణేష్ గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి మహేందర్, శిరసనగండ్ల మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, కల్లు సురేందర్ రెడ్డి, ఆలయ మేనేజర్ నిరంజన్, పోలీస్ సిబ్బంది జంగయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**నేడు మాస కల్యాణం..** అపర భద్రాద్రిగా పేరుగాంచిన సిరసనగండ్ల సీతారామచంద్రస్వామి దేవాలయంలో నేడు స్వామివారి మాస కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, ఈవో స్వర్గం ఆంజనేయులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామి వారి మాస కల్యాణాన్ని తిలకించించాలని వారు కోరారు. అదేవిధంగా మండల కేంద్రానికి చెందిన బొడ్డు స్వాతి, నవీన్ దంపతులు సీతమ్మవారికి రూ.40 వేలు విలువగల వెండి కిరటాన్ని ఆలయ అర్చకుడు దేరం లక్ష్మణశర్మకు అందజేశారు.

## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం



**రాజాపూర్ మేజర్‌న్యూస్:** ఖానాపూర్ గ్రామనికి చెందిన దాపర్తపల్లె పెంటయ్య(51) అనారోగ్యతో మరణించడం జరిగింది.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

## క్షేత్రస్థాయిలో గ్రామాలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** వేసవికాలం దృశ్య,మండల పరిధిలోని అన్ని గ్రామాలను క్షేత్రస్థాయిలో ఎంపీడీవో జయరాం నాయక్,పరిశీలించి అధికారులకు సలహా సూచనలు ఆదేశాలను జారీ చేస్తున్నారు.శుక్రవారం మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామాన్ని సందర్శించి,గ్రామంలో గల మొక్కలకు నీటి పంపిణి విధానాన్ని, పశువుల త్రాగునీటి తొట్టి ,నర్సరీని, క్రిమిటోరియం,పల్లె ప్రకృతి వనాన్ని, పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలిని. నిరంతరం తాగునీటి సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలిని అన్నారు.ఈకార్యక్రమంలో ఏపీఓ జ్యోతి, పంచాయతీ కార్యదర్శి శ్రీలత,ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట ఎమ్మెల్యేను పరామర్శించిన కల్వకుర్తి ఎమ్మెల్యే



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** నాగర్క˘ర్నూల్ డిసిసి అధ్య క్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ గుండె ఆపరేషన్ జరిగి హైదరాబాదులోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వాటర్స్‌లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి శుక్రవారం ఎమ్మెల్యే వంశీకృష్ణ ను పరామ ర్శించి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు, త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు, ఆయన వెంట నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి, కల్వకుర్తి కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి ఉన్నారు.

## బాబు జగజీవన్ రామ్ జయంతి కరపత్రాలు విడుదల



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** బాబు జగజీవన్ రామ్ జయంతి కరపత్రాలను శుక్రవారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని నడింపల్లి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కరపత్రాలను విడుదల చేశారు. గ్రామ కాంగ్రెస్ యువ నాయకులు బిట్టు ఆధ్వర్యంలో నేడు 5వ తేదీ శనివారం బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు జయంతి వేడుకలకు మండలంలోని ముఖ్య దళిత నాయకులు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, హాజరుకానున్నారని తెలిపారు.

## పదవిరమణ పొందిన రామచందర్ రావుకు ఘన సన్మానం



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న రామచందర్ రావు పదవీ విరమణ కార్యక్రమానికి డిఆర్డిఓ పిడి మొగులప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు.శుక్రవారం నర్వ ఎంపీడీవో కార్యాలయంలో రామచందర్ రావు పదవి విరమణ కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ రామచంద్ర రావు మండల ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. అనంతరం రామచందర్ రావు దంపతులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రిటైర్డ్ డిప్యూటీ సీఈవో జ్యోతి, మక్తల్ ఎంపీడీవో రమేష్ కుమార్, మరికల్ ఎంపీడీవో కొండన్న, నర్వ ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీవో, తాసిల్దార్ మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు పై అవగాహన

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ పై ప్రోగ్రాం ఆఫీసర్ కళాశాల ప్రిన్సిపాల్ బి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే సామాజిక స్పృహను అలవర్చుకోవాలని తెలిపారు ఏ ఎస్ ఐ పి రాములు మాట్లాడుతూ విద్య యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ చదువుతోపాటు సామాజికమైన అంశాలపైన సమగ్రమైన అవగాహన కలిగినప్పుడే మహిళలు రాణించగలుగుతారని మహిళల కుసూచించారు ఆర్ ఐ ప్రసన్న మాట్లాడుతూ మహిళ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ రావడం అభినందనీయమని కొనియాడారు గ్రామంలోని వీధులను శుభ్రపరచడమే కాకుండా పచ్చదనం పరిశుభ్రత పైన అవగాహన కల్పించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాందేవ్ రెడ్డి ఏఈఓ నాగరాజు పంచాయతీ కార్యదర్శి బాలరాజు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రూపలక్ష్మి పోతురాజు శ్రీనివాస్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు

## సొంత నిధులతో దాహార్తి తీర్చిన ఎమ్మెల్యే మెగా రెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని హనుమాన్ల గడ్డ రాంనగర్ కాలనీకి ఎమ్మెల్యే మెగా రెడ్డి సొంత నిధులతో బోరుబావు తవ్వించి మంచినీటి సమస్యను తీర్చారు కాలనీకి చెందిన ప్రజలు మంచినీడికి ఇబ్బందులకు గురైతున్నారని తెలిసి కాలనీకి సొంత నిధులతో బోరుబావిని తవ్వించి మోటారు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయించారు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని బోర్ తవ్వించి తాగునీటి సమస్యను పరిష్కరించినందుకు ఆ కాలనీవాసులు ఎమ్మెల్యే మెగా రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి శివన్న వెంకటేష్ శివాలు, గంట వెంకట్ రెడ్డి కొంకలి కృష్ణయ్య తదితరులున్నారు

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన వనపర్తి 22 వ వార్డు నాయకుడు మెకానిక్ శ్రీను



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో పాన్ గల్ రోడ్డు 22వ వార్డు గణేష్ నగర్ లో నిన్న మరణించిన నక్క శాంతమ్మ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ,వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చిన 22 వార్డు నాయకుడు మెకానిక్ శ్రీను. ఇట్టి కార్యక్రమంలో స్వామి, వాజీద్, సాయిబాబా,రాజు, చీరంజివి,శ్రీను,భరత్, శ్రీధర్ వున్నారు

## బ్రిడ్జిల నిర్మాణానికి భూమి పూజ



**గుండుమాల్ మేజర్ న్యూస్:** గుండుమాల్ మండల కేంద్రం నుండి పగ్డియాల్ వెళ్లే రహదారి పై బ్రిడ్జిల నిర్మాణానికి 7కోట్లు , ముదిరెడ్డిపల్లి నుండి పగ్డియాల్ వెళ్లే రహదారిపై బ్రిడ్జిలు, చెక్ డ్యామ్ లకు 8.5 కోట్లు ఎస్.డి ఎఫ్ నిధులతో చేపట్టిన పనులకు నారాయ ణపేట జిల్లా గ్రంథాలయ చైర్మెన్ వార్ల విజయ్ కుమార్ కోస్గి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్ది భీములు భూమి పూజ చేశారు ఇట్టి కార్యక్రమంలో గుండుమాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుంకుం రెడ్డి విక్రమ్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సుంకిరెడ్డి సురేష్ రెడ్డి మాజీ ఎం పి పి మధుకర్ రావ్ పి ఆర్ డిప్యూటీ ఏఇ విలోక్, పిఆర్ఎఇ అంజి రెడ్డి స్థానిక నాయకులు సుధాకర్ రెడ్డి గోపాల రెడ్డి జహీర్ తదితరులు పాల్గోన్నారు

## యువత డ్రగ్స్ కు బానిస కావద్దు




**మక్తల్ మేజర్ న్యూస్ :** యువత డ్రగ్స్ కు బానిస కావద్దని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నారాయణ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ మారకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహనకు సంబంధించిన గోడపత్రికను శుక్రవారం కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువతడ్రగ్స్‌కు బానిస కావడంతో మత్తులో వారు అవాంఛనీయ సంఘటనలకు పాల్పడడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యువత తప్పుదారి పట్టకుండా దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ వాడితే వచ్చే పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మార్గద్రవ్యాల నిషేధానికి కట్టుబడి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ హరిశ్చంద్ర, కమిటీ మెంబర్స్ తిరుపతి, రాజేశ్వరి, అధ్యాపకులు రమేష్ గౌడ్, జహంగీర్, లింగప్ప, బాలరాజ్, లక్ష్మి కాంత్, నర్సోజి, మహేష్, సులోచన, నాగేంద్రమ్మ, ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు బిల్లును ఉపసంహరించుకోవాలి

### - ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి. కుతుబ్




**అమరచింత, మేజర్ న్యూస్:** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు, నియంతృత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఉద్యమించాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం డి. కూతుబ్ పిలుపునిచ్చారు. శుక్రవారం అమరచింత మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వక్ఫ్ బోర్డు బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన ఆ బిల్లును వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో ముస్లింలను అణచడానికి ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారని ఆయన ఆరోపించారు. భారతదేశంలో ప్రజల మధ్య విభేదాలు సృష్టించి విచ్ఛిన్నం చేసే చర్యలు బిజెపి ప్రభుత్వం చేపట్టిందని ఆయన ఆరోపించారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రజాస్వామ్యహితంగా అమలు కొరకు యువత పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు మల్లేష్, మైబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
5 ఏప్రిల్ 2025

## విద్యుత్ షాక్ కొట్టి మరణించిన శివయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండలం చిమనగుంట పల్లి గ్రామానికి చెందిన శివయ్య గురువారం రోజున విద్యుత్ షాక్ కొట్టి మరణించారు. ఇట్టి విషయం తెలుసుకొని వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆయన వెంట ధర్మశాస్త్రి,భగవంతు, శంషుద్దీన్, రాజేశ్వర్ రెడ్డి, విష్ణుగౌడ్,సత్య, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఆరో వార్డులో డ్రైనేజీ లేక రోడ్డుపై పారుతున్న మురికి నీరు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం లోని ఆరో వార్డ్ పాన్గల్ రోడ్డు ఫరీద్ రైస్ మిల్ దగ్గర ఉన్న కల్లు దుకాణం వెనక రోడ్డులో ఇరువైపులా డ్రైనేజీ లేక మురుగునీరు రోడ్డుపై పారుతుంది.ప్రజలు మురికి నీరులోనే నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉన్నది. మరియు దుర్వాసన తో ఉండలేకపోతున్నాను మున్సిపల్ కమిషనర్ స్పందించి రోడ్డుకు ఒక్క పక్కన అయినా డ్రైనేజీ ఏర్పాటు చేయాలి అని కోరడం జరిగింది. మున్సిపల్ సిబ్బంది వెంటనే రోడ్డుపై ఉన్న చెత్తాచెదారం తొలగించి నీరు ముందుకు పారే విధంగా చూడాలని కోరడం జరిగింది. సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య

## చికిత్స పొందుతూ యువకుడు మృతి



**లింగాల, మేజర్‌న్యూస్:** బైక్ పై వెళ్తూ ప్రమాదవశాత్తు కిందపడి చికిత్స పొందుతూ ఓ యువకుడు మృతి చెందిన ఘటన లింగాల మండలం కొత్తకుంటపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తకుంటపల్లి గ్రామానికి చెందిన సౌడమోని శ్రీను అలివేల దంపతుల కుమారుడు మధు (22) బుధవారం సాయంత్రం కొత్తకుంటపల్లి గ్రామం నుండి అంబటిపల్లి గ్రామనికి బైక్ పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు రోడ్డు పక్కనే ఉన్న చెట్టుకు ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. 108 లో నాగర్ కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా గురువారం రాత్రి మృతి చెందాడు. తండ్రి శ్రీను ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

## సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి : మాజీ ఎంపీపీ రాజారెడ్డి



**మల్దకల్ మెజర్ న్యూస్:** ప్రతి లబ్ధిదారుడు సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ రాజారెడ్డి అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో శుక్రవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు విజయభాస్కర్ రెడ్డి రేషన్ దుకాణంలో సన్న బియ్యాన్ని డీలర్ విజయభాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీ వై.రాజారెడ్డి కలిసి లబ్ధిదారులకు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వై రాజారెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. దేశంలో ఎక్కడా లేని మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పేద కుటుంబానికి సన్నబియ్యం అందించి కడుపు నిండా భోజనం పెట్టాలన్నది ప్రజా ప్రభుత్వం లక్ష్యం అన్నారు. ఇంతటి సాహసోపేత నిర్ణయం తీసుకోవడం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే సాధ్యమైందన్నారు.

# ఉపాధ్యాయులు రాజకీయాల్లోకి రావాలి

### - శేష జీవితం ప్రజాసేవకు అంకితమివ్వాలి - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
### - ప్రభుత్వ ఉపాధ్యాయుడు శివారెడ్డి ఉద్యోగ విరమణ సభకు హాజరైన ఎమ్మెల్యే..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అలాంటి ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ అనంతరం రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవకు అంకితం కావాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ ఎప్పటికైనా తప్పదని పదవీ విరమణ అనంతరం వారి అనుభవాలను ప్రజాసేవకు అంకితమయ్యేలా చూడాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు వనపర్తి పట్టణం బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న శివారెడ్డి పదవీ విరమణ కార్యక్రమానికి శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి గారు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన పదవి విరమణ పొందిన శివారెడ్డి దంపతులను ఆయన సన్మానించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు శివారెడ్డి గత 35 ఏళ్లుగా పరిచయమని పదవి విరమణ పొందిన తర్వాత ఆయన సేవలు ప్రజాసేవకు కేటాయించాలని ఎమ్మెల్యే సూచించారు నవ సమాజ స్థాపనలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని అలాంటి ఉపాధ్యాయులు రాజకీయాల్లోకి వస్తే ప్రజా ప్రయోజన సమాజాన్ని నిర్మించవచ్చునని ఎమ్మెల్యే పేర్కొన్నారు కార్యక్రమంలో జిల్లా విద్యాధికారులు ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన సన్న బియ్యం పంపిణీ

### - పేద ప్రజల సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్ల ఉండవద్దు
### - కొత్తకోట 2వ వార్డు ఇంచార్జ్ ముంత బాలరాజు



**కొత్తకోట మేజర్ న్యూస్** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పేద ప్రజలకు అందించాలని 2వ వార్డు ఇంచార్జ్ ముంత బాలరాజు రేషన్ డీలర్లను ఆదేశించారు. కొత్తకోట మున్సిపల్ పట్టణ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పంపిణీలో భాగంగా వార్డు ఇన్చార్జ్ ముంత బాలరాజు తోపాటు కాంగ్రెస్ నాయకులు గురువారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పట్టణంలోని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం నిల్వలు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఏ ఒక్క దుకాణంలోనూ సన్న బియ్యం నిల్వలు లేవు అనే ఫిర్యాదులు రాకూడదని అన్నారు. స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ వివరాలను తెలుసుకొంటూ . బయోమెట్రిక్ ద్వారా రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఏరాష్ట్రంలో ఏ ప్ర భుత్వం అమలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద కుటుం బాలకు సన్న బియ్యం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం మెనిఫెస్టోలో లేని పథకాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారని తెలి పారు. గత ప్రభుత్వాలు పేదల అభివృద్ధికి కృషి చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు ఇంచార్జ్ ముంత బాలరాజ్ యాదవ్, నిక్సన్ , రాచాల వెంకటేష్ , డీలర్ యాదగిరి తోపాటు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

### - గంధం గట్టయ్య మాదిగ మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతిని మన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆఫీస్ లోని ఐ.డి.ఓ.సి. మీటింగ్ హాల్ నందు రేపు అనగా తేదీ 05.04.2025 నాడు ఉదయం 10 గంటలకు జరుపబడును. కావున కమిటీ మెంబర్లకు, సంఘాల వారికి, మిత్రులు శ్రేయోభిలాషులు అందరూ, హాజరు కాగలరని కోరడమైనది. జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ, వనపర్తి జిల్లా. ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి వనపర్తి జిల్లా నుండి పెద్ద ఎత్తున మండల గ్రామ ప్రజలకు దళిత సంఘాల నాయకులు మరియు ప్రజాసంఘాల నాయకులు ప్రజాపతినిధులు పాల్గొని జయప్రదం చేయగలరని విజ్ఞప్తి చేస్తున్నాము ఈ కార్యక్రమంలో మాదారి భోజరాజు, వైస్ చైర్మన్,గద్వాల కృష్ణ,గంధం నాగరాజు,కొమ్ము చెన్నకేశవులు మాదిగ,మంద నరసింహ మాదిగ,గట్టు స్వామి,రాజనగరం రాజేష్,పరశురాముడు మాదిగ,రవీందర్ మాదిగ,గంధం శివకుమార్ మాదిగ,%+ు% శ్యామ్,వంగూరు రవి ప్రసాద్,మంద రాములు,చందాపూర్ రాములు,దయ్యాల శేఖర్,ముప్పూరి సురేష్,మద్దిలేటి,వీరపాగ సత్యం,గొర్ల శైలన్,సిరిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏదుట్లలో ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి..

### - గ్రామస్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే..



**వనపర్తి ప్రతినిధి మేనేజర్ న్యూస్ :** గోపాల్పేట మండలం ఏదుట్ల గ్రామంలోని శివాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు%ఎ%తూడి మేఘారెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన శివుడికి ప్రత్యేక పూజలు చేశారు నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వస్తంభం వద్ద కొబ్బరికాయలు కొట్టి నైవేద్యం సమర్పించిన ఎమ్మెల్యే ప్రత్యేక హారతులు ఇచ్చి పూజలు చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, జయపాల్ రెడ్డి, వెల్టూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, కొంకి వెంకటేష్, సురేష్ గౌడ్, రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గురుకులాలకు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**లింగాల,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఇద్దరు విద్యార్థులు 2025 - 2026 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి ప్రవేశానికి ఎంపిక కావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు .ఆ గ్రామానికి చెందిన గద్ద శ్రావణ్ కుమార్ సహకారంతో 11 మంది విద్యార్థులు గురుకులల ప్రవేశ పరీక్ష రాయగా ఉమ్మడి జ్యోష్న (సోషల్ వెల్ఫేర్ స్కూల్ కొల్లాపూర్),మన్యం (పవన్ సోషల్ వెల్ఫేర్ స్కూల్ లింగాల) ఎంపికయ్యారు. మిగతా విద్యార్థులు వెయిటింగ్ లిస్టులో ఉన్నారు.ఎంపికైన విద్యార్థులని ప్రధానోపాధ్యాయులు పాండు, ఉపాధ్యాయులు హరికృష్ణ,రేష్మ,శ్రావణ్ కుమార్ గ్రామపంచాయతీ సెక్రెటరీ చంద్రయ్య అభినందించారు. గ్రామాని చెందిన శ్రావణ్ కుమార్ విద్యార్థులకు ఉదయం,సాయంత్రం కోచింగ్ ఇస్తూ ఎంట్రెన్స్ ఎగ్జామ్ ప్రిపేర్ చేశాడు. శ్రావణ్ కుమార్ సహకారంతో ఆ గ్రామంలో 2014 నుంచి ఇప్పటివరకు 120మంది విద్యార్థులు వివిధ గురుకుల పాఠశాలలకు ప్రవేశాలు పొందారని కొచింగ్ ట్రైనర్ శ్రవణ్ కుమార్ తెలిపారు.

## వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ముస్లింల నిరసన



**లింగాల,మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా శుక్రవారం లింగాల మండల కేంద్రంలోని జామా మసీదు ఆవరణంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నదని విమర్శించారు. వక్ఫ్ సవరణ బిల్లు వెనక మోదీ సర్కార్ దురుద్దేశాలు దాగి ఉన్నాయని ఆరోపించారు. ముస్లింలను వేధించేందుకు, భూమిని లాక్కోవడానికి ప్రయత్నిస్తున్నదని విమర్శించారు. ముస్లింలను లక్ష్యంగా పెట్టుకొని బిజెపి సర్కార్ పనిచేస్తూ ముస్లింల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా నల్ల చట్టాలను తీసుకొని వస్తుందని విమర్శించారు. పౌరులుగా దేశంలో ముస్లింలు మైనార్టీలుగా కొనసాగుతున్నారు. అలాగే దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారు. వారి ఆస్తులపై వారికే సొంత హక్కులను కలిగించేలా నరేంద్రమోదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. మైనారిటీల హక్కులకు ముప్పు వాటిల్లుతున్నదని అన్నారు. వక్ఫ్ బోర్డ్ స్వయంప్రతిపత్తిని నాశనం చేస్తుందని,వక్ఫ్ ఆస్తులు ప్రభుత్వ నియంత్రులోకి తీసుకువస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ ప్రధాన కార్యదర్శి జిలాని, ఎండి సర్దార్ ,ఖాదర్ ,వాహెజ్, షఫీ ,నజీర్ ఖాన్, వాజిద్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన తహాశీల్దార్



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని కున్సి గ్రామంలో శుక్రవారం చౌకధర 1,2 దుకాణాలలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాని తహాశీల్దార్ వెంకటేష్ రిబ్బన్ కట్ ప్రారంభించారు. ఆనంతరం రేషన్ కార్డు దారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ పథకాని లబ్ధిదారుల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎలాంటి సమస్యలు ,ఇబ్బంది ప్రజలకు కలగకుండా సన్నబియ్యం పంపిణీ చేయాలని డీలర్లను తహాశీల్దార్ ఆదేశించారు. ఆనంతరం తహాశీల్దార్ , గిర్దవారి లను డీలర్లు శాలువాతో సన్మానించారు. ఆనంతరం గ్రామ సమీపంలోని మీసేవ కేంద్రాన్ని సందర్శించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయించిన ధరలకు ఆయా దరఖాస్తులను అప్లై చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా . ఎలాంటి తప్పులకు తావు లేకుండా జాగ్రత్తలు పాటించాలని మీసే ఆపరేటర్ను హెచ్చరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్ ఐ అమర్నాథ్ రెడ్డి,మాజీ సర్పంచ్ సోమ శేఖర్ గౌడ్,శంకరమ్మ అంజనేయలు గౌడ్, డీలర్లు మాచందర్, నర్సింగప్ప, సిద్ధప్ప మాస్టర్, పల్లె సురేష్, సుదర్శన్, బన్నప్ప షౌకారి, రామచందర్ మాస్టర్, చంద్రశేఖర్, బాలరాజ్ శరణ బసవ, వెంకటేష్, నారాయణ, ఎండి అన్వర్, రాజు, సుగప్ప, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

# అపర భద్రాద్రిగా శిరసనగండ్ల దేవాలయం

- ఏకశిలపై వెలసిన సీతారామచంద్రస్వామి దేవాలయం
- భక్తులకు కోరిన కోరికలు తీరుస్తున్న కోరమీసాల రాముడు
- ప్రభుత్వ లాంచనాలతో సీతారాముల కళ్యాణోత్సవం
- నేటి నుండి 11 వరకు వైభవంగా జరగనున్న బ్రహ్మోత్సవాలు



**చారకొండ మేజర్న్యూస్:** తెలంగాణలోనే రెండో అపర భద్రాద్రిగా పేరుగాంచిన సిరిసనగండ్ల సీతారామచంద్ర స్వాముల బ్రహ్మోత్సవాలు ఈనెల నేటి నుండి 11 వరకు వారం రోజులపాటు అంగరంగ వైభవంగా జరగనున్నాయి ప్రతి ఏటా శ్రీరామనవమి పురస్కరించుకొని బ్రహ్మోత్సవాలను ఆలయ ఫౌండరీ ట్రస్ట్ దేరం రామశర్మ, ఈవో స్వర్గం ఆంజనేయులు ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలను కనుల పండుగగా నిర్వహిస్తారు. ఉత్సవాల సందర్భంగా దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచిన ఈ పుణ్యక్షేత్రం నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం సిరిసనగండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని అయోధ్య నగర్ (గుట్ట) పైన సుమారు 60 ఎకరాల్లో 500 అడుగుల ఎత్తైన ఏకశిలపై ఉంది బ్రహ్మోత్సవాలకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ,రంగారెడ్డి, నల్లగొండ ,హైదరాబాద్ జిల్లాలతో పాటు వివిధ జిల్లాల నుంచి లక్షలాది భక్తులు స్వామివారిని దర్శించుకొని తమ మొక్కులను తీర్చుకుంటారు. శ్రీరామనవమి రోజున భద్రాచలం మాదిరిగానే ఇక్కడ కూడా ప్రభుత్వ లాంఛనాలతోనే సీతారాముల కళ్యాణం జరుగుతుంది.





**బ్రహ్మోత్సవాలు ఇలా..** ఈనెల 5వ తేదీన ఉదయం ధ్వజారోహణం, పతాకావిష్కరణ, అభిషేకం, అలంకరణ, సహస్రనామర్చన, 12 గంటలకు స్వామివారికి మాస కళ్యాణోత్వం, ఎదురుకోళ్లు పల్లకిసేవా, మహానివేదన, మహా నీరాజనము, 6న ఉదయం స్వామివారికి అభిషేకం, అర్చనలు, వేదపారాయణం, మధ్యాహ్నం 12 గంటలకు సీతారాముల కల్యాణం, రాత్రి ప్రదోషరాజోపచారములు, హనుమత్సేవా, 7న చిన్నరథం, (పూలతేరు) కుంకుమర్చన, 8న శివదత్తాత్రేయ, పరుశరామ, అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక ఆర్చనలు, రాత్రి గరుడసేవ, 9న పెద్దరడం (బ్రహ్మోత్సవం) 10న పల్లకిసేవ, అభిషేకం, అర్చనలు. నాగబలి పూర్ణహుతి, గజసేవ, దోపోత్సవం, 11న పోచమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక ఆర్చనలు, రాత్రి పల్లకి సేవ, చక్రతీర్థం, ద్వాదశ ఆరాధన, ఏకాంత సేవతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. స్వామి వివేకానంద యూత్, సిరసనగండ్ల గ్రామస్థుల సహకారంతో స్వామి వారి కల్యాణోత్సవానికి ముందు రోజు సిరసనగండ్లలోని ఆంజనేయస్వామి దేవాలయం నుంచి రాములోరి బారీ విగ్రహాన్ని బ్యాండు, సన్నాయి, మేళాల, డప్పు చప్పుల్లతో భక్త భజనబృందం. కోలాటల మధ్య ఆంగరంగ వైభవంగా స్వామి వారిని ఊరోగింపు, శోభయాత్రతో దేవాలయం వద్దకు తీసుకొచ్చి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని ఆలయ చైర్మన్ దేరం రామశర్మ, ఈవో స్వర్గం ఆంజనేయులు తెలిపారు.

## అగ్రికల్చర్ స్టూడెంట్స్‌కు న్యాయం విజ్ఞానం పై అవగాహనసదస్సు



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్ మరియు ఐసిఎఫ్ఐ లా స్కూల్, హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో పాలెం అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఆడిటోరియం నందు శుక్రవారంఅగ్రికల్చర్ స్టూడెంట్స్ కు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ డి.రాజేష్ బాబు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ "మన భారతదేశంలో వ్యవసాయంపై జీవనాధారం కొనసాగిస్తున్నాం. అగ్రికల్చర్ స్టూడెంట్స్ తో మాట్లాడుతూ ఈనాడు సమాజంలో ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారక మందులు కొనేటప్పుడు మనము ప్రభుత్వం సర్టిఫైడ్ చేసిన విత్తనాలను కానీ ఎరువులను కానీ కొనాలి మనము తప్పనిసరిగా రసీదు తీసుకోవాలి" అని తెలిపారు. శ్రీమతి జి.సబితా, సెక్రెటరీ, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, నాగర్ కర్నూల్ గారు మాట్లాడుతూ "మనం పండించిన ఆహార ధాన్యాలను సక్రమైన మార్కెట్లలో ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు అమ్ముకోవాలి అప్పుడు మనకు గిట్టుబాటు ధర లభిస్తుంది. మండల వ్యవసాయ అధికారులు రైతులని చైతన్య పరచడానికి వారికి ఎప్పటికప్పుడు తాజా సమాచారం అందించాలి. ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీలను సద్వినియోగపరచుకొని రైతులకి మేలు చేకూర్చే విధంగా ఉండాలి" అని తెలిపారు. ఐ.సి.ఎఫ్.ఏ.ఐ. లా స్కూల్ ఐ. ఎఫ్ . హెచ్.ఇ. హైదరాబాద్ కు చెందిన ఐశ్వర్యా రెడ్డి మాట్లాడుతూ పి.పి.టి.ల ద్వారా అగ్రికల్చర్ లా కి సంబంధించిన చట్టాల గురించి మాట్లాడుతూ రైతులలో చైతన్యం కలిగించే విధంగా పిపిటి ద్వారా వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో డాక్టర్.సి.సుధాకర్, అసోసియేట్ డీన్, అగ్రికల్చర్ కాలేజ్, పాలెం, డాక్టర్ ఈ.సత్యనారాయణ, అసోసియేట్ డీన్, డాక్టర్ సునీల్ ప్రేమ్ రవి, సోషల్ వర్కర్, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్, ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.వి.దామోదర్ రెడ్డి ఐ.సి.ఎఫ్ .ఎ.ఐ లా స్కూల్ , ఐ.ఎఫ్.హెచ్.ఈ హైదరాబాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే.రవి కాంతారావు, శ్రీ ఎం.మధుసూదన్ రావు, చీఫ్ ఎల్.ఏ.డి.సి.ఎస్, ఐ.సి.ఎఫ్.ఎ.ఐ లా స్టూడెంట్స్, అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులు, పత్రికా సోదరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ తనిఖీ చేసిన కలెక్టర్



**దేవరకద్ర, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్నం బియ్యం పంపిణీని చౌక ధర దుకాణాల ద్వారా పేద కుటుంబాల కార్డ్ దారులకు ఎటువంటి ఫిర్యాదులను ఆస్కారం లేకుండా అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ మహబూబ్ నగర్ రూరల్ మండలం ధర్మాపూర్ గ్రామం లో రేషన్ షాపు నం.(1486012) దేవరకద్ర లో షాప్ నం 3 లనుజి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్దిదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించారు. మొత్తం ఎన్ని కుటుంబాలు ఆహార భద్రతా కార్డులు కలిగి ఉన్నాయి, ఇప్పటివరకు ఎంతమందికి బియ్యం పంపిణీ పూర్తయ్యింది, ఇంకా ఎంతమందికి పంపిణీ చేయాల్సి ఉంది తదితర వివరాల గురించి రేషన్ డీలర్ లను అడిగి తెలుసుకున్నారు రేషన్ షాపులోని బియ్యం నిల్వలు, వాటి నాణ్యతను పరిశీలించారు. సన్నం బియ్యం పంపిణీ కి ఈ పాస్ మెషిన్ లో నెట్ వర్క్ సమస్యలు ఉన్నాయా అడిగారు. సన్న బియ్యం లబ్దిదారులతో కలెక్టర్ మాట్లాడి సన్న బియ్యం పంపిణీ పై వారి అభిప్రాయం తెలుసుకున్నారు.రేషన్ షాపు సాయంత్రం తెరుస్తున్నారా అని తెలుసుకున్నారు ప్రభుత్వం పేద లకు రేషన్ షాప్ ల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని,లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రేషన్ షాపు సమయ పాలన పాటించాలని,రైతులు పనులకు వెళ్లి ఉదయం రాలేని వారికి సాయంత్రం కూడా పంపిణీ చేయాలని మహబూబ్ నగర్ రూరల్ మండలం డీలర్ కు సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట మహబూబ్ నగర్ రూరల్ తహశీల్దార్ సుందర్ రాజ్ తదితరులు ఉన్నారు

# ఎల్కూరులో శ్రీ సీతా రాములు విగ్రహ ప్రతిష్టలు ప్రారంభం



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని ఎల్కూరు గ్రామంలో శ్రీ సీతారామ ఆంజనేయ లక్ష్మణ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం బ్రహ్మాది, యోగిని, వాస్తు, నవగ్రహ, పాలిక మండల పూజలు, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ట, హెూమాలు, షోడశ స్తంభ పూజలు, జపాలు, బ్రాహ్మణ రుత్విక్వరణము,%జూ% జలాధివాసం కార్యక్రమాలు నిర్వహించారు. ఇట్టి విగ్రహ ప్రతిష్టలు రమేష్ చారి ఆధ్వర్యంలో 1047 విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ప్రసన్న, ప్రాణేష్, రాఘవేంద్రదాస్, ప్రద్యుమ్న వేద పండితుల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఈ ప్రతిష్టా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం తిలకించి తరించాలని తెలిపారు.

## అమ్మ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకరాలు జయభారతి పార్థివదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి వదిన , అమ్మ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకరాలు జయభారతి కొన్ని రోజుల కిందట ఇంట్లో ప్రమాదం జరగగా ఆమెకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న సాయంకాలం మృతి చెందారు ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆమే పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది. ఎమ్మెల్యే వెంట మాజీ జెడ్పి చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు మాజీ ఎంపీపీ విజయ్, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ మహెూత్సవంలో పాల్గొని శాలువా పూలమాలలో సన్మానించిన గట్టు మాజీ ఎంపీపీ జె విజయ్ కుమార్



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల లో అనంత ఫంక్షన్ హాల్లో గట్టు మండల పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా ఇంజనీర్ బి కృష్ణయ్య పదవి విరమణ మహెూత్సవంలో పాల్గొని శాలువా పూలమాలలో సన్మానించి తన యొక్క విధి నిర్వహణలో ప్రజలకు 37 సంవత్సరాల సుదీర్ఘ సేవలందించిన కృష్ణ యొక్క సేవలను కొనియాడుతూ రిటైర్మెంట్ తర్వాత కూడా మీ యొక్క అనుభవాన్ని సహ ఉద్యోగులకు ఇవ్వాలని కోరుతూ అదేవిధంగా నీ యొక్క శేష జీవితం మంచి సుఖసంతోషాలతో జీవించాలని కోరారు గట్టు మండలంలో తను పనిచేసిన నాలుగు సంవత్సరాల కాలంలో మండల ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బంది లేకుండా సేవలందించిన కృష్ణయ్య సేవలు మరువలేనివని విజయకుమార్ కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో ఈ ఈ శ్రీధర్ రెడ్డి ఎండిఓ చెన్నయ్య ప్రీతం గట్టు మండలం మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కృష్ణయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ వారి విజ్ఞప్తి..

**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో నేడు ఉదయం 07:00 గంటల నుండి 11:00 గంటల వరకు 33కేవీ ధరూర్ ఫీడర్ కింద ఉన్న,లైన్ కు తాకే చెట్ల కొమ్మలను తొలగించటానికి లైన్ క్లియర్ తీసుకోవడం జరుగుతుంది .కావున ఆ సమయం లో ధరూర్ విద్యుత్ ఉపకేంద్రం పరిధి లోని ధరూర్, బూరెడిపల్లీ, జాంపల్లి,దోర్నాల, కాపులకుంట, గ్రామాలకు మరియు మన్నపురం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని పార్చెర్ల,చిన్నిపాడు,మన్నపురం గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుంది అని తెలియజేయడం అయినది. కావున రైతులు మరియు గృహ,వాణిజ్య విద్యుత్ వినియోగదారులకు సహకరించగలరు.

# దేవస్థానం చరిత్రను ప్రతిబింబించే విధంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** అలంపూర్ లోని జోగులాంబ దేవస్థానం అభివృద్ధి కోసం కమిటీ సభ్యులతో కలిసి ఆలయ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలంపూర్ పరిధిలోని పలు ముఖ్య ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానాన్ని భక్తులకు ఆధునిక సౌకర్యాలతో పాటు, పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానానికి దిశానిర్దేశకంగా ఏర్పాటు చేసిన బోర్డులను ఇటిక్యాల క్రాస్ రోడ్,మనోపాడ్,అలంపూర్ క్రాస్ రోడ్, అలంపూర్ ఫ్లైఓవర్ వద్ద పరిశీలించారు.ఈ బోర్డులను మరింత ఆకర్షణీయంగా, సృజనాత్మకంగా పునఃరూపకల్పన చేయాలన్నారు. హైదరాబాద్ నుంచి ఎర్రవల్లి,ఎర్రవల్లి నుంచి అలంపూర్ జాతీయ రహదారి మార్గంలో కీలక ప్రదేశాల్లో దిశానిర్దేశక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.ఈ ప్రదేశాల్లో ఆకర్షణీయంగా ల్యాండ్ స్కేపింగ్ చేయడంతో పాటు,దేవస్థానం చరిత్రను ప్రతిబింబించే విధంగా ఉండాలని,స్పష్టమైన పెద్ద అక్షరాలతో సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు.రహదారి మార్గాన్ని భక్తులకు ప్రత్యేక అనుభూతిని కలిగించేలా తీర్చిదిద్దాలన్నారు. అలంపూర్ క్రాస్ రోడ్ వద్ద అండర్‌పాస్ ఫ్లైఓవర్‌ను పరిశీలించి,ఆలయ సంస్కృతి, చరిత్రను ప్రతిబింబించే చిత్రలేఖనాలు, పెయింటింగ్ పనులు చేపట్టాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ ఇతర సదుపాయాలు కల్పించేందుకు అక్కడే ఉన్న 20 ఎకరాల ప్రభుత్వ సీలింగ్ భూమిని పరిశీలించారు. రహదారి పక్కన అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని ఆర్ అండ్ బి శాఖను ఆదేశించారు. భవిష్యత్తులో ఈ స్థలాన్ని పర్యాటక సమాచారం కేంద్రంగా అభివృద్ధి పరిచేందుకు ప్లాంటేషన్, పారిశుద్ధ్య,పబ్లిక్ టాయిలెట్లు వంటి సౌకర్యాలతో అభివృద్ధి చేయాలని సూచించారు. అలంపూర్ రైల్వే గేట్ వద్ద నిర్మాణంలో ఉన్న ఆలయ అర్చ్‌ను పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాపనాశి ఆలయాన్ని సందర్శించి పూజ నిర్వహించారు. ఆలయ పరిసరాలను ఆకర్షణీయంగా అభివృద్ధి చేసి, ప్రధాన కూడలిలో దిశానిర్దేశక బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. సంగమేశ్వర ఆలయాన్ని సందర్శించి, పచ్చదనం పెంపుదల, పారిశుధ్యానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఆలయానికి వెళ్లే రహదారి అభివృద్ధి చేయడంతో పాటు, పచ్చదన సంరక్షణ కోసం నీటి సరఫరా ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ ఏర్పాట్లకు అనుకూలంగా ఉండే స్థలాన్ని పరిశీలించారు. జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం ప్రవేశద్వారాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం అందించేందుకు ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పార్కింగ్ ప్రదేశాన్ని చక్కగా నిర్వహించి క్రమంగా శుభ్రపరచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు, ఆర్డీవో శ్రీనివాసరావు, దేవాలయ చైర్మన్ నాగేశ్వర్, దేవదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ రావు, ఆర్కిటెక్టు సూర్య నారాయణ మూర్తి, శ్రీ లేఖ,కేంద్ర పురావస్తు శాఖ అధికారి రోహిణి పాండే,ఏడీ ఆర్కియాలజీ నాగలక్ష్మి,ఈ.ఓ పురేందర్,డిపిఓ నాగేంద్రం, తహసీల్దార్లు ప్రభాకర్,మంజుల, మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్ రావు,ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస రావు, ఆర్ అండ్ బి ఈ.ఈ.కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న వివిధ పథకాలనీ వివరించాలి

### - బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్నాథ్



**గద్వాల మేజర్ న్యూస్:** రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం మరియు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు ఎంపీ డి.కె. అరుణ సూచన మేరకు జోగుళాంబ గద్వాల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు తపాల రామాంజనేయులు ఆధ్వర్యంలో లో జిల్లా బిజెపి కార్యాలయంలో డికె బంగ్లా లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్నాథ్ సారంగులు హాజరై మాట్లాడుతూ. పార్టీ సంస్థగత నిర్మాణం, పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని 6 నుంచి 14 వరకు కార్యక్రమల నిర్వహణ గురించి వివరించారు. 6, 7 వ తారీకులలో ప్రతి ప్రతి ప్రాథమిక సభ్యునితో బూత్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించాలని 8,9 తేదీలలో మండల స్థాయి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించి. ముగ్గురు క్రియాశీల సభ్యులు వివిధ అంశాల పై మాట్లాడాలని. 10,11,12 తేదీలలో గావ్ చలో - బస్తీ చలో కార్యక్రమం నిర్వహించి దేవాలయం, ఆసుపత్రి లేదా పాఠశాల దగ్గర స్వచ్ భారత్ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. బూత్ కమిటీ సమావేశం ని నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న వివిధ పథకాలనీ వివరించాలని పార్టీ ని బలోపేతం చేసి వచ్చే ఎన్నికలకు సిద్ధం కావాలని దిశా నిర్దేశం చేశారు. భోజన విరామం తర్వాత అటల్ బిహారి వాజపేయి శత జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని అటల్ జీవిత చరిత్ర ఫోటో ఎగ్జిబిషన్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు డికె. స్నిగ్ధా రెడ్డి, రవి కుమార్ ఎక్బోటే,రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ సభ్యులు అక్కల రమాదేవి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి



**నర్వ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో ప్రగతి బాటలో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం రోజు నర్వ మండలం కల్వాల గ్రామంలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వం అందించిన 64 కొత్త రేషన్ కార్డులు ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా కొత్త రేషన్ కార్డు కోసం ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకున్నట్లయితే యుద్ధ ప్రాతిపదికన పరిశీలించి వారికి తక్షణమే కొత్త రేషన్ కార్డులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ మల్లారెడ్డిని ఆదేశించారు. కాల్వల గ్రామం నుండి పంచలింగాల వరకు, కల్వల్ నుండి కర్ని గ్రామం వరకు తారు రోడ్లను తక్షణమే ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసులను ఆదేశించారు. అదేవిధంగా కల్వల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణం కోసం 10 లక్షల రూపాయలను ఎమ్మెల్యే నిధుల నుండి కేటాయించారు. సిపూరు గ్రామ శివారులోని బీటీ రోడ్డు నుండి జిల్లా పరిషత్ హై స్కూల్ వరకు సిసి రోడ్డును వేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కల్వాల్ గ్రామంలో నూతన సిఎస్సి ఆన్లైన్ సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షులు శరణప్ప, కల్వాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాకేష్, జగన్మోహన్ రెడ్డి, డీలర్ అంపయ్య, మాజీ ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, దబ్బా నర్సింలు, సంజీవరెడ్డి, చంద్రకాంత్, ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యేను ఆహ్వానించిన నీలహళ్లి గ్రామ పెద్దలు



**ధరూర్ మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శ్రీరామ నవమి ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది శ్రీరామనవమి నాడు రామాలయం దేవస్థానం లో సీతారాముల కళ్యాణం మహోత్సవానికి రావాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ని తప్పకుండ కల్యాణమహోత్సవనికి హాజరు కావాలని నీలహళ్లి గ్రామ పెద్దలు కోరడం జరిగింది. ఆదివారం 12:00 గంటలకు స్వామివారి శోభాయాత్రలో పాల్గొనాలని కోరారు.కార్యక్రమంలో సీనియర్ కార్యకర్తలు బోయ హన్మంతు, మాజీ ఎంపీటీసీ బోయ ఈరన్న, వీరారెడ్డి,దుబ్బ ఈరన్న,మాజీ ఉప సర్పంచు సొంటి రంగస్వామి, విజయ్ గౌడ్, ఆటో అంజి,కర్రే ఈరన్న, నాయకులు పాల్గొన్నారు.

## విధ్యార్థులకు యూనిఫాం, స్కూల్ బ్యాగ్, షూస్ వితరణ



**నాగర్‌కర్నూల్,మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ మండలం లోని పుల్జాల గ్రామంలో ని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం గ్రామానికి చెందిన రాజవర్ధన్ రెడ్డి( %ూూ×% )తన జన్మదినాన్ని పురస్కరించువిద్యార్థులకు తన స్వంత డబ్బుతో తెల్లనియూనిఫాం, స్కూల్ బ్యాగులు, షూస్‌లను విద్యార్థులందరికీ అందజేశారు ఈ సందర్భంగా ఆయన కు పాఠశాల విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మండల విద్యాశాఖాధికారి భాస్కర్ రెడ్డి, %ళ్లూు% మంతటి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తిరుపతి రెడ్డి దాత రాజవర్ధన్ రెడ్డి గ్రామస్థులు రాజేందర్ రెడ్డి మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుమ్మడవెల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## గురుకుల పాఠశాలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కేశంపేట కొత్త తండా ప్రాథమిక పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికైనట్లు హెచ్ఎం రామ్మూర్తి తెలిపారు ఫిబ్రవరి 23 తేదీన నిర్వహించిన ఐదో తరగతి గురుకుల ప్రవేశ పరీక్షకు ఈ పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా ముగ్గురు ఎంపికైనట్లు తెలిపారు ఎంపికైన విద్యార్థులను అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎస్ లక్ష్మి మండల విద్యాధికారి బాల్ రెడ్డి ఉపాధ్యాయురాలు వి నందిని హర్షం వ్యక్తం చేశారు

## డాక్టర్ పట్టా అందుకున్న సంగేపాగు శ్యామ్ కుమార్



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్** మండల కేంద్రము కు చెందిన ఎస్.ఆనంద్ ఎస్ జయమ్మ దంపతుల ఏకైక కుమారుడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నీ ఎస్వీఎస్ మెడికల్ కాలేజి లో ఎంబిబిఎస్ గ్రాడ్యుయేషన్ కోర్సు పూర్తి చేసుకుని డాక్టర్ పట్ట ను అందుకున్న శుభ సందర్భంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు ధన్యవాదాలు ఆయన ఎప్రిల్ నెలలో పీజి కోర్సు చేయుట కు ప్రయత్నం లో ఉన్నాడు కోర్సు ను కూడా పూర్తిచేయుటకు ఆశీర్వాదించాలని కోరడం జరిగింది .

# సన్న బియ్యాన్ని పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పదర, మేజర్ న్యూస్,** అమ్రాబాద్ మండల కేంద్రంలోని రేషన్ షాపు లో శుక్రవారం నాడు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరి నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఇచ్చిన మాట ప్రకారం సన్న బియ్యం పథకం అమలు చేయడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి , పౌరసరపల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు, అంతకంటే ముందు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులకు రాష్ట్ర నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, బాల్ లింగం గౌడ్, మల్లికార్జున్, తిరుపతయ్య గౌడ్, నాసరయ్య, కైరత్, రాజారాం, లడ్డు, సంతోష్, వెంకటయ్య, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాండురంగయ్య పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో మల్దకల్ జడ్పీహెచ్ 1998పూర్వ విద్యార్థులు



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం జడ్పీ హైస్కూల్లో పనిచేసి రంగారెడ్డి జిల్లా ఇప్పయిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడుగా పాండురంగయ్య పదవి విరమణ పొందిన సందర్భంగా శుక్రవారం షాద్ నగర్ సాయిరాజ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన పదవీవిరమణ సన్మాన కార్యక్రమంలో మల్ధకల్ జెడ్పిహెచ్ఎస్ 1998 పూర్వ విద్యార్థులు పాల్గొని సన్మానం చేయడం జరిగింది. అనంతరం విద్యార్థులు వారి సేవలు మరువలేనివి అని పూర్వ విద్యార్థులు గత స్మృతులను కొనియాడుతూ పాండురంగయ్య మల్దకల్ మండలం ఎల్కూరు, మల్దకల్ జడ్పీహెచ్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గణిత ఉపాధ్యాయుడిగా పని చేస్తూ ఈ ప్రాంతంలో అందరికీ సుపరిచితుడుగా ఉంటూ ఈ ప్రాంతంలో విద్యార్థులను గణితంలో మెలకువలు నేర్పుతూ విద్యార్థులను ఉన్నత స్థానంలోకి తీర్చిదిద్దడంలో ఎంతో కృషి చేసి విద్యార్థుల అభివృద్ధికి, విద్యాభివృద్ధికి తోడ్పడుతు పాండురంగయ్య గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా పదవి విరమణ పొందుతున్న సందర్భంగా గత సేవ స్మృతులను కొనియాడుతూ సార్ ఆయు ఆరోగ్యాలతో భవిష్యత్తులో కూడా విద్యార్థులకు గణీత సందేహాలను, విద్యాభివృద్ధికి, సమాజసేవ కార్యక్రమంలో పాలుపంచుకుంటారని పూర్వ విద్యార్థులు కోరుతూ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బసవరాజ్, నరసింహయ్య శెట్టి, ప్రవీణ్ కుమార్ శెట్టి, ఉప్పరి తిమ్మప్ప, యుగంధర్ గౌడ్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల నిర్వహణలో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### - ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** శుక్రవారం పోలీస్ లైన్ పాఠశాలలో నిర్వహించిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు సంబంధించిన నూతనంగా పదోన్నతి పొందిన ఎస్ ఎ వ్యాయామ ఉపాధ్యాయు ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏ ఎమ్ ఓ దుంకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ,పాఠశాల నిర్వహణలో విద్యార్థుల క్రమశిక్షణలో వ్యాయామ ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని తెలియజేశారు. అదేవిధంగా వ్యాయామ ఉపాధ్యాయులు అనుకుంటే పాఠశాల స్థాయి నుంచి చక్కని క్రీడాకారులని రాష్ట్ర స్థాయికి పంపే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్యలో వస్తున్న మార్పులు మరియు ఆటలలో వస్తున్న కొత్త రూల్స్ గురించి డిఆర్పీలు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కోర్స్ డైరెక్టర్ గా స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి జయశ్రీ వ్యవహరించారు. డిఆర్పిలు గా వడన్న, రాజవర్ధన్ రెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు. ఈ శిక్షణకు ఉమ్మడి జిల్లా నుంచి 206 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రేషన్ దుకాణంలో సన్న బియ్యం పంపిణి పథకం ప్రారంభం



**రేవల్లి మేజర్ న్యూస్ :** ఏప్రిల్ నెల నుండి తెల్ల రేషన్ కార్డు లబ్దిదారులు అందరికీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేయాలని తీసుకున్న నిర్ణయం అందరికి తెలిసిందే, అందులో భాగంగా శుక్రవారం మండల కేంద్రం లో ని రేషన్ దుకాణం లో మండల తహసీల్దార్ లక్ష్మి దేవి సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమం ప్రారంభించారు.ప్రభుత్వం తీసుకున్న ఈ పతకం ప్రజలందరికీ అందలని,తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులందరు సన్న బియ్యం తీసుకోవాలన్నారు. మండలం లో అన్ని రేషన్ దుకాణలలో సన్న బియ్యం అందజేస్తున్నటు తహసీల్దార్ తెలిపారు. రేషన్ డీలర్ లు ఎక్కడ కూడా అవకాతావాకాలకు, అక్రమాలకు పాల్పడొద్దని ఆమె సూచించారు. మండలంలో ఏ డీలర్ అయిన సమస్య లు సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాడల పర్వతాలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా వాడల పర్వతాలు మాట్లాడుతూ, గత పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో ఒక నూతన రేషన్ కార్డ్ కూడా రాలేదని, లబ్ధిదారులకు ఎవ్వరికి సన్నబియ్యం ఇయ్యలేదని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సంపన్నులకైనా, సామాన్యులకైన సమాన భోజనం అందించాలన్న మంచి ఉద్దేశంతో, ప్రతిష్టత్మాకంగా సన్న బియ్యం పథకం ప్రారంభించిందాన్నారు. అలాగే ప్రస్తుతం రేషన్ కార్డు లు ఉన్న వారికి సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించి సన్న బియ్యం ఇస్తున్నందున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నీటి పారుదల, ఆహార, పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి లకు రేవల్లి మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనె కొత్త రేషన్ కార్డుల మంజూరుతో 30 లక్షల మందికి లబ్ది చేకూరుతుందని,వారికి కూడా రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తరాని,రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై సంతోషం వ్యక్తం చేస్తున్నారని వాడల పర్వతాలు అన్నారు.ఈ కార్యక్రమం లో రేషన్ డీలర్లు తిరుపతయ్య, పండురంగయ్య,ఇతరులు పాల్గొన్నారు.

## కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో 10 వ వార్డులో ఆఫీస్ పక్కన పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాని శుక్రవారం ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం





చేసుకోవాలని కోరారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటుందని కాంగ్రెసు పార్టీ హయాంలో మహిళలు ఉన్నత స్థానంలో ఉండే దిశగా అడుగులు వేస్తుందని అన్నారు ఈ కార్యక్ర మంలో మండల ప్రెసిడెంట్ కోటయ్య, హబీబ్,మాజీ కౌన్సిలర్స్ సునేంద్ర, నిజాం, మహిళా సభ్యులు అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నాటుసార స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు

### - కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ సీఐ వెంకట్ రెడ్డి

**చారకొండ: మేజర్ న్యూస్ :** గ్రామాల్లో ఎవరైనా నాటుసార అమ్మిన, సారా తాయారు చేసిన, పటిక బెల్లం విక్రయించిన వారి పై చట్టపరమైన చర్యలు తీసుకొం



టామని కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ సీఐ వెంకట్ రెడ్డి అన్నారు. కల్వకుర్తి ఎక్సైజ్ టీం, మహబూబ్ నగర్ ఎన్ ఫోర్స్ మెంట్ టీం ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని చారకొండ, సిరసనగండ్ల, అగ్రహారం తండాల్లో నాటుసార తయారి, బెల్లం సరఫరా, అమ్మకం స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ సీఐ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అగ్రహారం తండాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 600 కేజీల నల్ల బెల్లం, 30 కేజీల పటిక, 20 లీటర్ల నాటుసారను స్వాదీనం చేసుకొని ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. సిరసనగండ్ల సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ సమీపంలో నాటుసార అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు ఆయన తెలిపారు. ఎవరైన నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ సిఐ వెంకట్ రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్ ఫోర్స్ మెంట్ సీఐ శారద, సిబ్బంది రామకృష్ణారెడ్డి, సూర్య, రఘు, మహేష్ ,భీమమ్మ, నార్యా పాల్గొన్నారు.

## సీతారాముల పంచలోహ విగ్రహాలను వితరణ చేసిన శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్ :** గద్వాల నియోజకవర్గం కేటిదొడ్డి మండల పాగుంట గ్రామస్తులకు శ్రీరామ నవమి సందర్భంగా గ్రామస్థుల కోరిక మేరకు సీతారాముల పంచలోహ విగ్రహాలను ఇప్పించాలని విన్నవించగా - స్పందించి వెంటనే శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి సీతారాముల పంచలోహ విగ్రహాలను తెప్పించి గ్రామస్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాగుంట గ్రామస్తులు ఎమ్మెల్యేకి శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతరం సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలని విన్నవించగా తప్పకుండ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్థులకు కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు.

## కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలి -జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వరి కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీస వసతి సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద గల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో ఐ కేపీ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సివిల్ సప్లై శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కోట్ల నిధులను కేటాయించి రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధర తో కొనుగోలు చేస్తుందని, గతేడాది మాదిరిగానే ఈ సారి కూడా సన్నాలకు 500 బోనస్ ఇస్తోందన్నారు. కేంద్రాలలో దొడ్డు రకం, సన్న రకం వడ్లను కొనేందుకు వేర్వేరుగా కౌంటర్ల ను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను కూడా వేర్వేరు రిజిస్టర్ల లో నమోదు





చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కి అవసరమైన ఫ్లెక్సీ లు, తేమ శాతాన్ని కొలిచే యంత్రాలు, అవసరమైనన్ని గన్ని బస్తాలు, టార్పా లిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ట్యాబ్, రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూసుకోవాలన్నారు. కేంద్రాలకు రైతులు పండించిన ధాన్యాన్ని ఎలా తీసుకు రావాలో వ్యవసాయ శాఖ అధికారులు చూసుకుంటారని, కేంద్రాలలో మాత్రం ఎలాంటి పొరపాట్లు జరగ కుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సైదులు, ఐకెపి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు

## జూరాల పోలీస్ అవుట్ పోస్టు భవనానికి భూమి పూజ

### - కోటి 50 లక్షలతో పోలీస్ అవుట్ పోస్ట్ భవన నిర్మాణం - అత్యాధునిక అంగులతో పోలీస్ అవుట్ పోస్ట్

### - నేరాల నియంత్రణకు పోలీస్ ఔట్ పోస్టు - తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్.

**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల పరిధిలోని జూరాల ప్రాజెక్టు దగ్గర పోలీస్ అవుట్ పోస్ట్ భవన నిర్మాణానికి శుక్రవారం రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జితేందర్ మాట్లాడుతూ అత్యాధునిక అంగులతో జూరాల ప్రాజెక్టు దగ్గర పోలీసు అవుట్ పోస్టు భవన నిర్మాణానికి ఒక కోటి 50 లక్షల నిధులతో నిర్మాణం చేపట్టుటకు ఏర్పాటు జరిగిందని తెలిపారు. ఈ ప్రాంతంలో పోలీస్ అవుట్ పోస్టు భవనం ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శకంగా సేవలు అందించేందుకు పోలీస్ శాఖ కృషి జరుగుతున్నదని



తెలిపారు. జూరాల ప్రాజెక్టు దగ్గర నేరాలను నియంత్రించేందుకు పోలీస్ అవుట్ పోస్టును పెట్టడం జరుగుతుందని డిజిపి జితేందర్ తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ జూరాల ప్రాజెక్టు దగ్గర పోలీస్ అవుట్ పోస్టు పెట్టుటకు ఐ జి. రమేష్ రెడ్డి కృషి ఎంతో ఉందని కొనియాడారు. అనంతరం డిజిపి డాక్టర్ జితేందర్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం రమేష్ రెడ్డిలు పోలీస్ అవుట్ పోస్ట్ నిర్మాణం దగ్గర మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మల్టీ జోన్-2 ఐ జి పి. సత్యనారాయణ, జోగులాంబ జోన్-7 డి ఐ జి ఎల్ ఎస్. చౌహన్, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, డి.ఎస్.పి వెంకటేశ్వరరావు, సీఐ శివకుమార్, ఎస్సై సురేష్, టి పి సి సి కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వసతులతో అధునాతనంగా వనపర్తిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మిస్తాం

### - మంత్రి జూపల్లి ఎమ్మెల్యే జిఎంఆర్‌తో కలిసి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం రాజపేట శివారులోని 73/2 సర్వే నెంబర్ లో గల ఎకరం స్థలంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని నిర్మించనున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు ఈ మేరకు శుక్రవారం రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు , దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్‌రెడ్డితో కలిసి వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి స్థల పరిశీలన చేశారు స్థలాన్ని పరిశీలించిన మంత్రి జిల్లా పార్టీ కార్యాలయ నిర్మాణానికి స్థలం చాలా అనుకూలంగా ఉందని వెంటనే పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కి సూచించారు ఈ పార్టీ కార్యాలయం నిర్మాణంతో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు ఎంతగానో అణువుగా ఉంటుందని మంత్రి పేర్కొన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## పలువురిని పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలం అమ్మపల్లె గ్రామ మాజీ సర్పంచ్ విట్టా పుల్లారెడ్డి ఇటీవల మరణించారం విషయం తెలిసిన



మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పుల్లారెడ్డి సుదీర్ఘకాలం గ్రామ సర్పంచిగా గ్రామానికి సేవలు అందించారని అటువంటి సేవాభావం కలిగిన నాయకుణ్ణి కోల్పోవడం దురదృష్టకరం అని అన్నారు. అదేవిధంగా మదిగట్ల గ్రామములో అనారోగ్యంతో (పక్షవాతం)తో బాధపడుతున్న ఉద్యమకారుడు శాంతిరెడ్డి ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం బి.ఆర్.ఎస్ నాయకులు ప్రసాద్ సాగర్ గృహప్రవేశంలో పాల్గొని ప్రసాద్ నూతనంగా కొన్న కోడెలను తిలకించి అభినందించారు నిరంజన్ రెడ్డి వెంట రఘుపతి రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిలింగం, కుమార్ యాదవ్,శివారెడ్డి,రఘువర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757